The Chintamani.

A MONTHLY TELUGU MAGAZINE

EDITED BY N. SUBBARAU B. A. & B. L.

Vol.4.] RAJAHMUNDRY: JUNE, 1895. [No. 12.

CONTENTS.

RAJAHMUNDRY.

Printed for the Proprietor at the Vivekavardhani Press.

విషయసూచిక

శ్రీ

చింతామణి.

ఇదిమాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౪.]. రాజమహేంద్రవరము. మన్మథ సంవత్సర జ్యేష్ఠమాసము. [సంచిక. ౧౨.

ఇందూరు, (Indore)

మాళవదేశమునే యిప్పుడిందూరు రాజ్యమని చెప్పుదురు. విక్రమార్క మహారాజు పాలించినప్పు డీదేశమున కుజ్జయినీనగరము రాజధానిగా నుండెను. ఇందూరు పుర మిప్పటిరాజధాని. ఈదేశమును పరిపాలనముచేయు మహారాష్ట్రప్రభువును హొలాల్కారని చెప్పుదురు. ఈదేశముయొక్క విస్తీర్ణత ౮౪౦౦ చదరపుమైళ్లు; ఈరాజ్యమునందు జనులు పదిలక్షలకంటె హెచ్చుగా నున్నారు; ఈ దేశమువలన వచ్చెడి యాదాయము డెబ్బదిలక్షల రూపాయలు. నర్మదానది యిందూరురాజ్యములో దక్షిణమునఁ బ్రవహించి దేశమును ఫలవంతముగాఁ జేయుచున్నది.

ఈరాజ్యమును మొట్ట మొదట స్థాపించినవాఁడు ముల్హారిరావను గొల్లవాఁడు. హొలాలనెడు గ్రామనివాసుఁ డగుటచే నతనికి హొలాల్కారను పేరుకలిగినది. ముల్హారిరావు చిన్నతనములో నొక యధికారియొక్క గుఱ్ఱపుసేనలోఁ గొలువయి, ౧౭౨౮ వ సంవత్సరప్రాంతమున పీష్వాయొక్క యేనూఱుగుఱ్ఱపుసేన కధిపతియయ్యెను. అతఁడు క్రమక్రమముగా వృద్ధినొంది, కడపట ౧౭౬౬ వ సంవత్సరమున మరణము ప్రాపించునప్పటికి డెబ్బదియైదులక్షలరూపాయలు వచ్చు రాజ్యమునకు ప్రభువయ్యెను. అనంతర మాతని మనుమఁడు మాలిరావు రాజ్యమునకువచ్చి, తొమ్మిదిమాసములయినతరువాత మృతినొందెను. ఆతనితల్లి యహల్యాబాయి యిప్పుడు రాజ్యభారమును వహించి ముప్పదిసంవత్సరములు మిక్కిలి సామర్థ్యముతోను నేర్పుతోను పరిపాలనముచేసి ప్రసిద్ధికెక్కెను. వెనుకటి మహారాజుగారు ౧౮౮౬ వ సంవత్సరమునందు మృతినొందఁగా, ఇప్పటి హొలాల్కారు మహారాజా సర్ శివాజీరావు హొలాల్కారు బహదూరుగారు ౧౮౮౬ వ సంవత్సరము జూలయినెల ౧౨ వ తేదిని సింహాసనమునకు వచ్చిరి. ఈయన వయస్సిప్పుడు ముప్పదినాలుగు సంవత్సరములు. మహారాజా శివాజీరావు హొలాల్కారుగారి రూప మీక్రిందిపటమునఁ జూపఁబడియున్నది—



ప్రస్తుత హొల్కారు మహారాజుగారు.

ఇప్పటిరాజధానియైన యిందూరునగరము ౧౭౭౦ వ సంవత్సరమునం దహల్యాబాయి చేత కట్టఁబడినది. ౧౮౧౮ వ సంవత్సరమున రాజధాని యిచ్చటికి మార్పఁబడినది. ౧౮౮౧ వ సంవత్సరమునం దీపట్టణమున ౯౨౦౦౦ వేల జనులుండిరి.

దూర్భంగమహారాజుగారు.

దూర్భంగరాజ్యము గంగానది కుత్తరమున బేహారుదేశములోనున్నది. ఈదేశమునకు రాజధాని దూర్భంగ. ఇందు ౧౮౮౧ వ సంవత్సరమున ౬౩౦౦౦ ల జనులుండిరి. ఈరాజ్య మైదుమండలములలో చెదరియున్నది. ఈ రాజ్యముమీఁద సంవత్సరమున కిరువదినాలుగులక్షల రూపాయలు వచ్చును. సర్ లక్ష్మీశ్వరసింగు బహదూరుగారిప్పటి మహారాజుగారు. ఈయన ౧౮౭౯ వ సంవత్సరమునందు యుక్తవయస్సును పొంది రాజ్యభారమును వహించిరి. ఈయన రాజప్రతినిధిగారి శాసన నిర్మాణసభలో సభికులయి సత్పరిపాలనముచేతఁ బ్రఖ్యాతిగాంచియున్నారు. ఈయన దేశములో పాఠశాలలును వైద్యశాలలును విస్తారముగా స్థాపింపఁబడియున్నవి. ఏడులక్షల రూపాయలను వ్యయపఱచి యిప్పటి మహారాజుగారు తమరాజ్యములో వ్యవసాయమునిమిత్తము నీటియాధారముల నేర్పఱిచియున్నారు. ఈమహారాజుగారి పటమిప్రక్కను జూపఁబడియున్నది—



From a Photo by Bourne and Shepherd.

విజ్ఞాపనము. (౬౧౪-పుట శేషము)

౯౦. తుంగాత్మనాం తుంగతరాస్సమర్థా। మనోరథాన్పూరయితుం న నీచాః
ధారాధరా ఏవ ధరాధరాణాం। నిదాఘదాహప్రశమా న నద్యః.
౯౧. సంత్యజ్యకోకిల శిశో మధురప్రవాళం। మాకందబృంద మళిపోతమిళత్ప్రసూనం
నింబేషుకిం త్వ్యదయే బలిభుక్కులాఢ్యే। వతాసే నతిష్ఠసి యదీహవదాశుకార్యమ్.
౯౨. భోభోవారిద? వారితాసుమసుఖం సంపూరయ ప్రేమవా
న్నాతాత్వాం జగదేకరక్ష ణపరో జానాసి మాముస్థలమ్
త్వామేకం శరణంగతం నదనదీకూపేషు ముక్తస్పృహం
దీనంచాతకబాలకం నిజగృహాంత్యక్త్వాంతరా శ్లేషితం.
౯౩. రేరేపిదాః? హరిగర్జ సిమాంవిలోక్య। కీరంమనోహరరవం నిజపంజరస్థమ్
శ్వానంకిలోక్య నహిదర్శసు సిన్వహీర్యం। త్వద్దేహపాటనపటుం దశనైఃకరాగ్రైః.
౯౪. ఉచ్ఛిష్టపత్రనిచయే నిజజీవవర్గై। ర్యుద్ధంకురుష్వ కలహప్రియ? సారమేయ?
పూజ్యంవిలోక్య నరదేవగృహైకరంధ్రం। మారోదనంకురుఫలం నహితేస్తి కించిత్.
౯౫. దృష్ట్వా హృష్టో భవదళిరసా చిత్రసంస్థే చపద్మే
వర్ణంరూపం క్షమతికిమితివ్యాహరన్నాగమ

నాస్తి స్కంధో న చ మధు చరయోనా స్తితత్సైకునూ ర్యం
ఘూర్ణన్ఘూర్ణన్నవనత ముఖో క్రీడయా నిర్జగామ.

౯౬. ఛాయాభిః ప్రథమంతతశ్చ కుసుమైః పశ్చాత్ఫలైః స్వాదుభిః
ప్రీణాత్యేషతరుర్మహానితి పరిశ్రాంతైస్సమాసాద్యతే
కోజానాతి యదగ్రకోటరపుట ప్రత్యగ్రహాలాహల
జ్వాలాజాలకరాళఘోర ఫలకః క్రూరః ఫణీవర్తతే.

౯౭. ప్రతినగరం ప్రతిరథ్యం । భుజంగసంవాస రుద్ధసంచారే
మమసఖి సంమతమేత । న్నకుల ప్రతిపాలనం శ్రేయః.

౯౮. గుణైరుత్తుంగతాం యాతి । నతు సింహాసనాదినా
ప్రాసాద శిఖరస్థోపి । కాకః కిం గరుడాయతే.

౯౯. స్నిగ్ధాభూదవనీ; వనీ, మరకతశ్యామా; చ, కల్లోలినీ
నానావర్తవిహారిణీ; జలధరస్యాశైర్నభోమేదురం
సర్వంసాధుతవోదయే, కిమిహయద్దృష్టిరిమాలోకయే
యద్భేకాముఖరీభవంతి విరసీభూతాశ్చ పుంస్కోకిలాః.

౧౦౦. అంతశ్ఛిద్రాణి భూయాంసి । కంటకా బహవోబహిః
కథం కమలనాళస్య । మాభూవన్భంగురా గుణాః.

౧. పిష్టోపిఘృష్టో పిచ కాలసర్పైః । ఛిన్నోపి భిన్నోపి విదారితోపి
కింబ్రూమహే చందనసౌమ్యతాంతే । లోకోత్తరం సౌరభమేవధత్సే.

౨ అయే మధుప? మాకృథా బతవృథా మనోదీనతాం
తుషారసమయే లతాశత నిషేవణవ్యాకులః
ఇయంసురనిషేవితే సరసపుష్పమాసోదయే
రసాల నవమంజరీ మధుఝరీ జరీజృంభతే.

౩. మరందలోభాచ్చ మిళిందమాలా । ఖేజేంబుజంసూరకరైర్విభిన్నమ్
హాహంత నాళీకమిదం దురంతం ।. ప్రాలేయపాళీ కబళీచకార.

౪. విముక్తావాసంతీ; వకుళముకుళేనాపి మిళితం
వ్యలోచి వ్యామోహాత్తృణమపి న తేన, క్షితిరుహం
యమాలోక్యోత్కంఠా తరళమథ భృంగేనచలితం
విదూరాన్మాకంద స్సఖి సదళితో యూథపతినా.

౫. యస్యస్వర్గశ్రియ ఉరుతరాసిత్యమాయాంత్యయత్నా
త్తేనస్వాయత్యనుగుణతయా న క్రియేతవ్యయశ్చేత్
వహ్నిగ్రాసో భవతి విధితో మంథనం బంధనంవా
లక్ష్మీం ప్రేప్సో ర్జగదధిపతేరత్ర సాక్షీ సరస్వాన్.

౬. కంచదేవ సమయం ప్రతీక్ష్యవా । నిర్మలే కలయశశ్వదంబుజం
మానసే విహర హంస మానసే । మావిముంచ పునరస్య సౌహృదమ్.

౭. దూరాదేవరవిర్నిరస్య కకుభాముస్మీల్యగాఢంతమః
ప్రేమాణం యువయోర్వ్యసక్తి తరుణీవిశ్లేష దుఃఖంనుదన్
ఏతేనైవరథాంగ? చండ మహసోమాగాస్సమీపం;ప్రజన్
ప్రీతింహాస్యసి నిష్పతిష్యసి పునర్నిర్దగ్ధపక్షః క్షణాత్.
౮. ఆయాత్యైవ విభావరీ; విభజతేనో నర్దయోయంవిధి
స్త్రస్తాహంతరథాంగిపశ్య సిముథా; చింతాం వృథామాకృథాః
దైవంసంప్రతిగర్హయామి బహుశోనర్హాయయేనావయో
ర్గాఢంప్రేమ, వినిర్మితః ప్రతిదినం విచ్ఛేదఖేదోమహాన్.
౯. ఆయాంతినిర్యాంతి నవాకియన్తో । ద్విజాస్సమాదాయఫలందళంచ
త్వయ్యేవపుం స్కోకిలకూజితేన, । పరోపకారః ప్రథితోరసాల?
౧౦. దయితోసితతస్తతః పృథివ్యా । మయిజీమూత జనస్యజీవనేన
విషయాదపి గచ్ఛతః కిమేతా । న్ధ్వనిభిర్భీషయసీహ రాజహంసాన్.
౧౧. తాపంసంప్రతి సర్వతోపహరసే; ముక్తాఫలంశుక్తిషు;
క్షేత్రంసించసి; కించపల్లవయసి శ్రీఖండముఖ్యాన్ద్రుమాన్
క్షారంక్షారమిదంజలం జలనిధేరాస్వాద్యజీమూతహే
విశ్వంజీవయసి; బ్రవీతి జగతి ప్రౌఢోపికస్తేగుణాన్.
౧౨. ఊషరేషు వివరేషుచాంభసాం । వీచయోపి భవతాప్రవర్తితాః
క్షేత్రసీమ్నినిహితాస్తుబిందవో । వారివాహ భవతో నవోనయః.
౧౩. పపాతపాథః కణికా నభూనా; । సమాప శాంతిం కకుభాంనతాపః
పుష్ట్యైవజీవాతు రయంతటిత్వా । న్కృషీవలానాం ముదముద్వహామ.
౧౪. సంపాదితస్సపది దర్దురదీర్ఘనాదో । యన్మంజుకోకిలరుతాని నిరాకృతాని
నిష్పీతమంబులవణాం నతుదేవనద్యాః । పర్జన్యతేన నకృతోభవతా వివేకః.
౧౫. యత్త్వాదృశేషు నళినేషు నపక్షపాతో । జాతోబతస్ఫుటమసౌ కుటజానురాగః
విశ్వైకజీవనపుటోపిచవారివాహ । మర్వారవాయువశగోసిన తద్విచిత్రమ్.
౧౬. ముంచస్యంభస్సమమనుపమంక్షేత్ర గర్భేస్థలేవా
సామ్యంసమ్యగ్జలధరగతశ్చందనే శీతహేతుః;
నశ్లాఘ్యం తత్తదపికృతినాం నేదమంతర్బిభర్తి
జ్యానిఃకాలేభవతి భవతోయద్విషాస్వాదితాయాః.
౧౭. ఉద్దామద్యుమణిమయూఖమూర్ఛితానా । మేతేషా మహహామహామహీరుహాణాం
ఆలంబఃక ఇహాభువస్తలే పయోధే ॥ స్సించంతం జగతివిహాయవారివాహమ్.
౧౮. గ్రీష్మోష్మాదళితో; వనంవికసితం; ధారాభిషిక్తాధరా;
దావాగ్నిశ్శమితో; హరిత్సురసితైరానర్తితాః కేకినః
ప్రాప్యోచ్చైఃపదమంబుదేనవిదితం యద్వైత్రిలోకీహితం;
తత్కీర్తిం పరివర్తితామిహా శరన్మేఘంవదన్తి భ్రమాత్.

౧౯. సంతాపం జగతాంవిలుంపసి; పునర్ధారాభిరాసించసి
క్షేత్రాణ్యంకురయస్య మూన్ముకుళయస్యహ్నాయ నీపద్రుమాన్
సారంగస్యనభోనివేశి తదృశశ్చం చూపుటాపూరణే
వైముఖ్యం వ్రజసిత్వమంబుదయది ప్రత్యేతికోనామతత్.

౨౦. తానితాని కమలానితజ్జలం । తానిషట్పదకులానితేఖగాః
సర్వమేకకలమేవవిచ్యుతం । పంకశేషమ చిరాదభూత్సరః.
నావర్తా నచతరళా స్తరంగమాలా । నేదానీం జలరయజారవాః కరాళాః
వైవత్యంతటిని తటద్రుమాన్నిపాత్య । ప్రౌఢానా మపివయసామిహాసిపాత్రమ్.

౨౨. గంగాప్రవాహ? గిరిశైక శిరస్స్థిత స్త్వం । యుక్తంతనార్ణవముపైతుమనిహ్నవేన
యత్త్వంపథిస్పృశసి భూరినదాంతరాణి! తత్కోన్యయుక్తమితివక్తిపృథగ్జనోపి.

౨౩. వాపీకాపికదాపి నశ్రుతచరీ, కోవేద సేద్యృక్సరో,
హేమాంభోజవతీ నచాత్రతటినీ కైర్నామనజ్ఞాయతే
భోభోః పాంథ దురంతసాహస భరేణాహంగతశ్చేన్మృధా
మండూకాకులపంక సంకులతలాద్భ్రోకబంధంపిబ

౨౪. గంధవాహ? గహనానిగాహసే । గంధజాతమిహసంచినోషిచ
నైపుణచ్యుతిరియంతుతావకీ । యన్నతత్రసదసద్వివేచనమ్.

౨౫. జీవితానికకుభాంనివేశయ । న్నర్థిషోబత చకోరచంచుషు
కష్టమిందురుదయన్నపీయతే । దారుణేనతమసాంబలీయసా.

౨౬. యద్వాంఛంతి చకోరకాః ప్రతిదిశం; ధ్యాయన్తి యత్కోరకాః
కాసారేషుకుముద్వతీవన భువో,నందంతి యస్మిన్దృశః
సంప్రాప్తుం రజనీముఖం సుఖయితుం తచ్చారదంసర్వదా
తస్మిన్పార్వణ శర్వరీశ? భవతాసంప్రాప్యతాం సద్యశః.

౨౭. శ్రేయాన్విధోర్బహుళ పక్షపరిక్షయోపి । నోపూర్ణతాజలనిధేరిహ వర్ణనీయా
యద్వారిన స్పృశతిహంత పృథగ్జనోపి।యస్యామృతేమఖభుజోపిముదంలభంతే.

౨౮. ఉత్సాహం వనితాసఖేషు విరహగ్లానేషు దైన్యంశశీ
శోకంకోక కుటుంబినీషు దిశతి క్షేమంచకోరీషుచ
లక్ష్మీంలుంపతి పంకజస్య కుముదామోదాయ సంపద్యతే
తద్బీజంధ్రువ మత్రదైవవిహితం ద్వేషస్యరాగస్యవా.

౨౯. రాజానః కతివా నసంతి జగతిఖ్యాతా నిజాభ్యాశగా
న్యేపుష్ణన్తిబలీయసః పరిచితాం;శ్చిత్రం నమన్యామహే
రాజా రాజతికేవలం హిమకరః పుష్ణాతిదూరస్థితా
న్జ్యోత్స్నాభిర్గ్లపితాన్దినేశ మహసాయోసౌ చకోరానిమాన్.

౩౦. ధునోతిధ్వాంతాని; వ్యపనయతినీహారపటలం;
కులంరాజీవానాందళయతి; రథాంగంరమయతి

జగద్వ్యాపీదేవో; జనయతి జనానాంచ నయనం;
నయాంతిస్థేమానంయది తదిహదైవం జయతికః.

౩౧. అరవిందాని విందంతి । వ్యథాం విరహతోరవేః
తేషాంవిరహతస్తస్య । నజానేకిన్వ్యగంతరం.

౩౨. యేనశైశవపదే మదేభరా । ణ్మండసీమ్ని నఖరైర్విదారితం
యౌవనోత్సవమవాప్య కేసరీ । కేషుదర్శయతి సోద్యపౌరుషమ్.

౩౩. భూమిపాల భవనేషు కేసరీ । పంజరే స్ఫురతిరుద్ధపౌరుషః
ఉన్మిషత్సకరటేషు కుంభినాం । కఃకరోతి కరజార్పణోత్సవమ్.

౩౪. స్వైరంసైరిభయూథ మైరిహ సరశ్శృంగేణ విక్షోభితం
తావన్న్యంకు కులంచహుంకృతి శతైర్విద్రావితం ద్వీపిభిః
హేలాక్షిప్తపదేపరాక్రమ విధావుజ్జృంభమాణేహరౌ
చిత్రంసైవతథైవ చిత్రలిఖితేవాసీ దరణ్యస్థలీ.

౩౫. గర్భస్థస్సతో విదళయంతికరేణుకానాం
గండూషయంతి గజగండతటీమదాంభః
యద్గర్జితాని జరయానుషితస్సఏవ
కంఠీరవః పరిభవం సహతే మృగీభ్యః.

ఇట్లు, మధురాపురనివాసి శ్రీమద్ద్వివేది వంశమౌక్తిక సోమనాథ దేశికాగ్రసోదరరామచంద్ర పండితాగ్రసర పుస్తకభండారమునుండి తత్పుత్ర దౌహిత్రులొసంగిన కృతి సధికములు.

౩౬. లోకానందన చందనద్రుమసఖేనాస్మిన్వనేస్థేయతాం
దుర్వంశైః పరుషైరసార హృదయైరాక్రాంతమేతద్వనం
తేహ్యన్యోన్య నిఘర్ష జాత దహనజ్వాలావళీసంకులా
నస్వాన్యేవకులాని కేవలమమీసర్వం దహేయుర్వనమ్. కువలయానందము.

౩౭. గుణానామజ్ఞాతా ప్రచురధనదాతాపినముదే
ముదేవిద్వాన్జ్ఞాతా భవతి మితదాతాపిగుణినః
దృశౌదత్తేగ్రామ్యా న పునరవిదత్తే చతురతాం
దృశఃకోణందత్వావశయతి నితాంతంపురవధూః. చాటుధార.

౩౮. అహోఖల భుజంగస్య । విచిత్రోయం వధక్రమః
అన్యస్య దశతిశ్రోత్ర । మన్యఃప్రాణైర్వియుజ్యతే. కు.

౩౯. వనానిదహతోవహ్నే । స్సఖాభవతిమారుతః
సఏవదీపనాశాయ । కృశేకస్యాస్తి సౌహృదమ్. పంచతంత్రము.

౪౦. విద్వానేవ విజానాతి । నాన్యోవిద్వత్పరిశ్రమం
జంభారిరేవజానాతి । రంభాసంభోగసంభ్రమం
నహివంధ్యా విజానాతి । గుర్వీం ప్రసవవేదనామ్. కు.

౪౧. అగాధ హృదయాభూపాః । కూపా ఇవ దురాసదాః
ఘటకా గుణినో నస్యుః । కథం లభ్యేత జీవనమ్. చా.

౪౨. ప్రాయో ధనవతామేవ । ధనే తృష్ణా గరీయసీ
పశ్య కోటిద్వయాసక్తం । లక్షాయ ప్రవణం ధనుః. భోజచరిత్రము.

౪౩. మానయంతి నరాః క్రూరా । న్న సాధూ నుపకారిణః
పూజయంతి సదా నాగా । న్న తార్క్ష్యం నాగఘాతినమ్. పం.

౪౪. కర్ణాయంతు దమంతరేణ నినదం గాహస్వ కాక స్వయం
మాకందం మకరంద శాలి నమిహత్వాం మన్మహే కోకిలం
ధన్యాని స్థలవైభవేన కతిచిద్వస్తూని కస్తూరికాం
నేపాల క్షితిపాలఫాల పతితే పంకే న శంకేతకః. కు.

౪౫. గుణదోషౌ బుధో గృహ్ణ । న్నిందుక్ష్వేళావివేశ్వరః
శిరసా శ్లాఘతే పూర్వం । పరం కంఠే నియచ్ఛతి.

౪౬. అహమేవ గురుస్సుదారుణానా । మితి హాలాహల మాస్మతాతదృప్తః
ననుసంతి భవాదృశాని భూయో । భువనేస్మిన్వచనాని దుర్జనానామ్.

౪౭. ప్రభుభిః పూజ్యతే నిత్యం । కత్రైవ నకులీనతా
కలావాన్ ధ్రియతే మూర్ధ్నా । సత్సు దేవేషు శంభునా. భో.

౪౮. కస్త్వంభోః? కథయామి దైవహతకం మాం విద్ధి శాఖోటకం
వైరాగ్యాదివ సాధువక్షి? విదితం; కస్మాదిదం? కథ్యతే
వామేనాత్రవటస్తమధ్వగ జనస్సర్వాత్మనా సేవతే
నచ్ఛాయాపి పరోపకారకరణే మార్గస్థితస్యాపి మే. కు.

౪౯. పాత్రేత్యాగీ గుణేరాగీ । భోగీ పరిజనైస్సహ
శాస్త్రే బోద్ధా రణే యోద్ధా । ప్రభుః పంచ గుణః స్మృతః. చా.

౫౦. కస్త్వం? బ్రహ్మ? న్నపూర్వః, క్వచ తవ వసతి? ర్యాఖిలా బ్రహ్మసృష్టిః;
కస్తే త్రాతా? హ్యనాథః, క్వచ తవ పితరౌ? నైవ తౌ సంస్మరామి
కిం తే భీష్టం దదామి? త్రిపదపరిమితాం భూమి; రల్పం కిం? మేత
ద్బ్రహ్మాండం భావగర్భం బలిమితిచ వదన్వామనో నస్సపాయాత్.

౫౧. జగత్కుటుంబః పురుషోత్తమోర్థీ । ద్రవ్యంచ సప్తార్ణవ మేఖలాభూః
కాలః క్రతు స్సర్వసురైక సేవ్యః । పాత్రే ప్రదాతా బలిరేవ నాన్యః.

౫౨. దారాణామపహర్తు రస్యతి మనశ్శల్యస్యలోకత్రయీ
జంతూనాం దశకంధరస్య తులితత్రైయ మధా త్రీభృతః

ఆధునికకవులు. (౫౭౨-పుట శేషము)

ఈ హేతువుచేతను, సీతారామరాజుగారు బలవంతులయి తమసేనలతో చిల్లర సంస్థానాధిపతుల నదిమి కప్పములు గొనుచుండుటచేతను, విజయనగరరాజ్య మాకాలమునం దించుమించుగా స్వతంత్రరాష్ట్రమువలె నేయుండెను. ఈ సీతారామరాజుగారు బొబ్బిలిరాజయిన చిన్న రంగారావుగారిని పట్టుకొని విజయనగరములో చెఱసాలయందుంచెను; పర్లాకిమిడిరాజగు నారాయణదేవు జగన్నాథయాత్రపోవుట సందుచేసికొని యతనిరాజ్యముమీఁద దండెత్తి యాత్రనుండి తిరిగివచ్చిన యాతనిని నరసన్నపేటవద్ద నోడించి యిప్పటి గంజాముమండలములో విశేషభాగమును విజయనగరరాజ్యములోఁ జేర్చెను. తన తమ్మునివెంటఁగొని దండయాత్రవెడలి సీతారామరాజుగారు మొగలితుర్రువఱకును వచ్చి స్థానికపాలకుఁడైన నబాబు బడ్డీ అబ్దుహుఖానును జయించి కొంతకాలము రాజమహేంద్రవరము సర్కారును సహిత మాక్రమించినట్లు చెప్పుదురు. ఇట్లింకను పెక్కుజయములనుబొంది మహోన్నతదశయందుండిన యీ కాలములోనే యింగ్లీషువారు నిజాముచలనఁ బొందిన సనదుప్రకారముగా నుత్తరపు సర్కారులలోఁ దమ యధికారమును జెల్లించుట కారంభించిరి. ఇంగ్లీషుకంపెనీవారితోఁ జేసికొన్న యొడంబడికను బట్టి సంవత్సరమునకు మూడులక్షల రూపాయలు పేష్కష్ చెల్లించుటకును, పర్లాకిమిడి రాజయిన నారాయణదేవువలనఁ గైకొన్నరాజ్యమును విడిచిపెట్టుటకును, విజయనగరమువారొప్పుకొనిరి. ఇట్లు కొంతకాలము జరగినతరువాత విజయనగర సంస్థానమునకు లోఁబడియున్న కొండ జమీందారులందఱును విజయనగరమువారిమీఁద తిరుగఁబడి స్వతంత్రులగుటకుఁ బ్రయత్నించిరి. కాని, సీతారామరాజుగారన్నిటికిని దగినవాఁడయినందున నింగ్లీషుసేనలను సహాయపఱుచుకొని యా కొండ సంస్థానాధిపతుల నొక్కొక్కరినే జయించి కొండటి దేశములను తమ రాజ్యములోఁ గలుపుకొనియు కొండటిని విజయనగరమునఁ జెఱసాలలోఁ బెట్టియు నందటని సాధించెను. ఈ కలహములో ఆంధ్ర పాలకొండ జమీందారులుమాత్రము చేరలేదు. సీతారామరాజుగారిట్లు పరరాజులను జయించుటయే కాక తురకదొరలు మసీదులకిచ్చిన భూములను పూర్వరాజులు బ్రాహ్మణులకిచ్చిన మాన్యములనుగూడ లాగుకొని ప్రజలను సహితము క్షోభపెట్ట నారంభించెను. ఈయన పెట్టు బాధలే సూరకవిని రామలింగేశశతకము చెప్పునట్లు చేసినవి. ఆకాలపు ప్రభువులయందు కవి కెట్టి యభిప్రాయముండినదో కొంతవఱకే క్రిందిరీతి పద్యములు వెల్లడి చేయవచ్చును—

సీ. పసుగురు కోఁతివెంబడి సంచరింపరే వాహకుల్ లేరెశవంబులకును
గంగిరెద్దుకులేవె ఘనతూర్యరావముల్ కల్మిగల్గదె వారకామినులకుఁ
బులి గోవుఁజంపి నక్కలనుబోషింపదే స్థూలకాయము లేదె దున్నలకును

బుప్పిఫుంటికి లేదె పుట్టంబుఁ జుట్టుట వేణుధరుండెద్దు వెంటరాఁడె
న్యాయపద్ధతిన నడుపని యవనిపతికి । నెన్ని చిన్నెలు గలిగిన నేందుకొఱకు
నంత్యమునఁ జూడవలయు నాయయ్య సుఖము। రామలింగేశ రామచంద్రపురవాస.

సీ. కడు వింతయగు స్థూలకాయంబు గల్గుట చిత్రభూషాంబర స్థితిని గనుట
తూర్యరావంబులతోఁ జను దెంచుట వాలవీజనసమూహాప్తిఁ గనుట
శృంగవేత్రోద్ధతిఁ జేరరాకుండుట చూపఱు పదుగురు చుట్టుకొనుట
స్వనియంతవాక్యంబు విని తలయూఁచుట మానముద్రవహించి మతము గనుట
గంగిరెద్దుకు మూర్ఖభూకాంతునకును । భేదమించుకయును గనిపించదట్టి
ప్రభువు వేఁడిన సత్కవి పటిమ చెడదె। రామలింగేశ రామచంద్రపురవాస.

సీ. మాన్యంబులియ్య సమర్థుఁడొక్కఁడు లేఁడు మాన్యము ల్చెఱుప సామంతులంద
ఱెండినయూళ్ళ గోడెఱిఁగింపఁ డెవ్వఁడుఁ బండినయూళ్ళన్నఁ బ్రభువులంద
ఱితఁడు పేదయటంచు నెఱిఁగింపఁ డెవ్వఁడుఁ గలవారి సిరి యెన్నఁ గలరు నూరలు
తనయాలి చీఁకటి తప్పెన్నఁ డెవ్వఁడు పరకాంత నంకెన్నఁ బెద్దలంద
ఱిట్టి దుష్టులకధికారమిచ్చినట్టి । రాజు ననవలెఁ గాక దుర్ణయులననఁగ
నేమి పేనియున్నదిఁక సత్కవీంద్రులకును । రామలింగేశ రామచంద్రపురవాస.

ఇట్లుండఁగా సంస్థానమందుండిన రాచవారందఱు నొకటిగాఁ జేరి ౧౭౭౫వ సంవత్సరమునందు మంత్రిత్వమును మాని రాజకార్యసంబంధము వదలుకొనునట్లు సీతారామరాజుగారిని నిర్బంధపఱిచిరి. తనపుత్రుఁడయిన నరసింహ గజపతిరాజును స్వీకారముచేసికొని విజయరామరాజుగారి మరణానంతరమున సింహాసన మాతనికిచ్చునట్లు తమ్ముని నొడఁబఱిచి యాయన తాను మంత్రిత్వమును విడుచుట కంగీకరించెను.

విజయనగరమువారు చెల్లింపవలసిన కప్పముయొక్క మొత్తమును నిర్ణయించుట కయి కంపెనీవారి చెన్నపురి పరిపాలకుఁడు విజయరామరాజుగారిని చెన్నపురి రమ్మని కోరెను. కోరినప్రకారముగా విజయరామరాజుగారు చెన్నపురికిఁ బోక ప్రయాణ వ్యయములకు తనచేత సొమ్ము లేదనియు, తన యన్నయైన సీతారామరాజుగారు తన్ను నాశనము చేయుటకయి తంత్రములు పన్నుచుండిన యీకాలములోఁ దాను రాజధానిని విడిచి దూరముగాఁ బోవుట యుచితము కాదనియు, విశాఖపట్టణములోని యధికారుల సమక్షమునఁ దాను వారు విధించెడు న్యాయమైన కప్పమున కంగీకరించెదననియు, చెప్పి తప్పించుకొనెను. అంతట చెన్నపురి పరిపాలకుఁడు సీతారామరాజుగారిని చెన్నపురికి రమ్మని కోరఁగానే యతఁడు తత్క్షణమే పోయి యక్కడివారిని వశపఱుచుకొని రాజకార్యములు చక్కఁబఱుచుకొని, విజయనగర సంస్థానమునకు తన్ను దివానుగా

నేర్పాటుచేయించుకొని తన పుత్రుని స్వీకారమును స్థిరపఱిపించుకొని, మరలవచ్చెను. ఈ యేర్పాటులవలన విజయరామరాజుగారు పేరునకు రాజుగానుండినను నిజమయిన యధికారమంతయు సీతారామరాజుగారి చేతిలోనే చిక్కెను. ఈవిషయమయి విజయరామరాజుగారు కంపెనీవారికి మొఱపెట్టుకోఁగా పెట్టుకోఁగా తుదకు వారాయనను దివానుపనినుండి తొలఁగించి విజయనగరము విడుచున్నట్లు త్తరువుచేసిరి. అందుపైని సీతారామరాజుగారు విజయనగరమువిడిచి సింహాచలము నివాసముగా నేర్పఱుచుకొని యక్కడ కొంతకాలముండి, తరువాత మరల తమ్ముని మంచిమాటలాడి ౧౭౯౦ వ సంవత్సరమునం దొకసారియు, ౧౭౯౨ వ సంవత్సరమునం దొకసారియు మరల సంస్థానములో దివానుగాఁ బ్రవేశించి, కడపటిసారి కంపెనీవారిచే చెన్నపురికిఁ బోవునట్లు త్తరువు చేయఁబడి నెలకొయిదువేలరూపాయల యుపకారవేతనముమీఁద ౧౭౯౩ వ సంవత్సరమునం దక్కడపోయిచేరెను. సీతారామరాజుగారి దుష్పరిపాలనము మొదలయిన కారణములచేత విజయరామరాజుగారు ఋణములపాలగుటయే కాక కంపెనీవారికి కట్టవలసిన కప్పమును సరిగా కట్టలేక యాఱులక్షల యిరువదియైదువేల రూపాయలవఱకును బాకిపడిరి. అందుచేత కంపెనీవారు సంస్థానమును తమ పాలనమునకుఁదీసికొని, విజయరామరాజుగారిని స్వరాజ్యమునువిడిచి మచిలీబందరులో వాసముచేయునట్లు త్తరువుచేసి, ఆయనకు ముప్పదివేల రూపాయ లొక్కసారిగా రొక్కమిచ్చెదమనియు నెలకు రు ౧౨౦౦ లు వ్యయముల కిచ్చెదమనియుఁ జెప్పిరి. ఆయన స్వదేశమును విడుచుట కిష్టములేనివారయి బందరుపురమునకుఁ బోవు మార్గమున బైలుదేఱి యయిదాఱుక్రోసులు దూరముపోయి యక్కడనుండి పరివారముతో వెనుకఁదిరిగి పద్మనాభమునకుఁబోయి యక్కడనుండి తాను ప్రయాణము చేయలేక పోవుటకు సాకులు వ్రాయనారంభించెను. విజయరామరాజుగా రక్కడనున్నకాలములో రాచవారును నాలుగువేల సైనికులునుబోయి యాయనను జేరిరి. కంపెనీవారికీ సంగతి తెలియఁగానే యిరువదినాలుగుగంటల కాలను గడువిచ్చి యాలోపల నతఁడు బందరుమార్గమున బైలుదేఱనిపక్షమున, బలాత్కారముగాఁ బంపవలసినదని విశాఖపట్టణములోనున్న సేనానాయకున కుత్తరువుచేసిరి. పయివారి యుత్తరువును దెలియఁబఱిచి యింగ్లీషుసేనాధిపతియైన ప్రెండర్గాస్టుగారుకొంతసేన(౭౪౦ భటులు)తో పద్మనాభమునకుఁబోయిరి. ౧౭౯౪ వ సంవత్సరము జూలయి నెల ౧౦ వ తేది యుదయమున నింగ్లీషు సేనాధిపతి పద్మనాభపుకొండను జేరునప్పటికి, విజయరామరాజుగారును బంధువులయిన రాచవారును ఖడ్గపాణులయి లోఁబడక యుద్ధముచేసి వీరమరణమునొందుటకు నిశ్చయించుకొని యందఱును పద్మనాభస్వామి ప్రసాదమును

స్వీకరించి యుద్ధోన్ముఖులయి నిలిచియుండిరి. నాఁడు సూర్యోదయకాలమున నింగ్లీషు సేనలకును రాజుగారి సేనలకును ముప్పావుగంటసేపు ఘోరయుద్ధము జరిగినది. అంతట రాజుగారి సేనలన్నియు చెల్లాచెదరయి పాఱిపోయినవి. రణరంగమునకుఁ బోయి చూడఁగా రణ నిహతులయి వీరశయనమునొందిన వారి శరీరము లెక్కడ మున్నూటతొమ్మిది కనఁబడినవి. రణభూమి నలంకరించిన మున్నూటతొమ్మిదింటిలో నిన్నూటయేనుబది రాచవారిదేహములు రణరంగమధ్యమునఁ బడియుండిన విజయరామరాజుగారి శవముచుట్టును కోటకట్టినట్లు గాసంస్థానములో నున్నతస్థితిలో నుండిన యుత్తమ క్షత్రియుల శవములు నలువది గుండుదెబ్బలతోఁ బడియుండెను. ఇట్లు మరణము నొందినవారుగాక పాఱిపోయినవారిలో నెందఱికి గాయములు తగిలినవో తెలియలేదు. ఇంగ్లీషు సైనికులలో మృతులయినవారు పదుముగ్గురు; గాయపడినవా రఱువది యొక్కరు. ముప్పదియేడేండ్లక్రిందట బొబ్బిలికోటముందు పెద్ద విజయరామరాజుగారు హతులయినట్లే మన కవీంద్రుని కాలములోనుండిన యీ చిన్న విజయరామరాజుగారు పద్మనాభపుకొండముందు నిహతులయిరి మన కవికాలముతో సంబంధించిన చరిత్రమింతే. తండ్రి మరణమును విని యప్పటి కెనిమిదిసంవత్సరముల ప్రాయమువాఁడయిన నారాయణబాబుగారు తల్లితోడఁగూడ కొండదేశమునకు పాఱిపోయిరి కాని, కంపెనీవా రాయనను పిలిపించి దొరతనమిచ్చిరి ఆయన పండ్రెండులక్షలవఱకును ఋణములు చేసి ౧౮౧౨ వ సంవత్సరమునందు తనకు సంవత్సరమున కెనుబదివేల రూపాయలిచ్చు పద్ధతిమీఁద రాజ్యపాలనము నింగ్లీషువారి కప్పగింపఁగా వారు ౧౮౨౩ వ సంవత్సరము నాఁటికప్పులన్నియుఁదీర్చి రాజ్యమునాయనకు మరలనిచ్చిరి. నారాయణబాబుగారుమరల నేడులక్షలరూపాయలప్పుచేసి తనకు సంవత్సరమునకు లక్షరూపాయలిచ్చు పద్ధతిమీఁద ౧౮౨౨ వ సంవత్సరములో రాజ్యమును మరల నింగ్లీషువారి యధీనముచేసి కాశీయాత్ర పోయి యక్కడనే వాసముచేసి ౧౮౪౫ వ సంవత్సరమున దేహము చాలించిరి. మరణకాలమునకాయన యప్పు ౧౧ లక్షలకుఁ జేరినది పండ్రెండు సంవత్సరముల ప్రాయముగల నారాయణబాబుగారి కుమారుఁడగు విజయరామ గజపతిరాజుగారికి రాజ్యమిచ్చి, ఆయన కాశీనగరమును విడిచివచ్చుట కిష్టములేనివారుగా నుండినను ౧౮౪౮ వ సంవత్సరమం దాయనను విజయనగరమునకు రప్పించి, ఋణముల నన్నిటిని దీర్చి ౧౮౪౨ వ సంవత్సరములో రు ౨౧౨౪౨౫౦ ల రొక్కముతో నింగ్లీషు వారాయనకు రాజ్యమొప్పగించిరి. ఈ విజయరామగజపతి రాజుగా రాంగ్లేయోపాధ్యాయుల శిక్షచేఁ బ్రవీణులయి సత్పరిపాలనముచేయుచు బాలికాపాఠశాలలు మొదలయిన జనోపయుక్తములగు ధర్మకార్యములకొఱకు ధనమును సద్వినియోగపఱుచుచు వచ్చిరి. విశాఖపట్టణములోని

వైద్యశాలకు ముప్పదివేలరూపాయల నిచ్చినందున, దొరతనమువారాయనకు ౧౮౭౪ వ సంవత్సరములో "మహారాజా" యన్న బిరుదిచ్చిరి. ఈయన ౧౮౯౭ వ సంవత్సరమున స్వర్గస్థులుకాఁగా ౧౮౮౩ వ సంవత్సరమునందు జనించిన యీయన పుత్రులానంద గజపతిరాజుగా రప్పటినుండి విజయనగర పరిపాలకులుగానున్నారు. దొరతనమువారీయనకును ౧౯౦౪ వ సంవత్సరమున "మహారాజా" యన్న బిరుదమునిచ్చిరి.

సూరకవికి రేగయను గ్రామమున చెఱువుగట్టుక్రింద నొక మాన్యముండెననియు, ఆగ్రామమును గుత్తచేసిన దంతులూరి యన్నమరాజు కవి మాన్యమునకు చెఱువునీరు పెట్టుకోనీకపోఁగా, అతఁడు ప్రభువునకు మొఱ్ఱపెట్టుకొనియు కార్యముగానక తుదకు చెఱువులో నిలుచుండి యీ క్రింది నాలుగు సీసపద్యములను జెప్పఁగానే చెఱువు నాలుగువైపులను గండితెగి నీరాతని పొలముమీఁద పాఱెననియుఁ జెప్పెదరు—

సీ. బ్రహ్మాండభాండసంపత్తి కుక్షినిగల్గు పద్మనాభునిపదాబ్జమునఁబుట్టి
సకలరత్నాకరస్థానమై యుప్పొంగు నంబుధీశుని చరణంబుద్రొక్కి
పరమతత్త్వజ్ఞుఁడై పరఁగుశంతను మహీరమణు వామాంకభాగమునఁజేరి
యఖిలలోకాధ్యక్షుఁడై మించివిహరించు శివు జటాజూటాగ్ర సీమనిలిచి
తనరునీవంటి ధన్యకుత్తమము గాదు। పూసపాటి మహాస్థాన భూమియందుఁ
గాలుద్రొక్కంగనోడుఁ జండాలుఁడైనఁ। గదలుమిటుమాని దివిజగంగాభవాని.

సీ. ఆదిభిక్షుండీతఁ డనిరోసివిడియాకు గొనివచ్చి యిటనిల్వఁ గోరితొక్కొ
జగడాలచీలిపై సవతితోఁబోరాడి పీఁగివచ్చియిచట డాఁగితొక్కొ
నిర్జరాంగనలెల్ల నీఱంకువెలిపుచ్చ చూఁబన్నై యిచ్చోట దూఱితొక్కొ
బీదబాపలఁ గిట్టపెట్టుటకై మిన్నుదొలఁగి యిచ్చోటను నిలిచితొక్కొ
వలదు ద్విజభూమిఁ గాల్నిల్పవరుసగాదు। రవ్వనీకేల తగ దంబురాశిరుగు
నాతియతఁడెకాఁడెటుపిన్న నాఁటిమగఁడు కదలుమిటుమానిదివిజగంగాభవాని.

సీ. భావింపనిలువెల్ల భంగంబులేకాని భంగముల్తొలఁగు టెప్పటికిలేదు
తిరుగుచోవంకర తిరుగుడింతియకాని తిన్నఁగాఁజరుగుట యెన్నఁడెఱుఁగ
మొనసిరేయిపగల్లు మొరయుచుండుటెకాని మొరయకూరకయుంటయెఱుఁగ మెపుడు
పాలకల్మినిరోసి పల్లనగుటెకాని పలుచనిగతిమాని మెలఁగుటెఱుఁగ
మనుచునీలోన నీవైన యవగుణంబు। లరసిలజ్జించి దివినుండ కరుగుదెంచి
నిలువునీరైన నీవిందు నిలిచితొక్కొ। కదలుమిటుమాని దివిజ గంగాభవాని.

సీ. కృతకాద్రులాయెనా కీలోగ్రఫణిఫణా నేకఫూత్కార వల్మీకచయము
విరిదోఁటలాయెనా కటుకంటక కంటకాకంఠ విస్ఫురితాగచయము

పువ్వుఁబోన్సులోయెనా నవమంజులస్వేత లవణాలవాలషూ చవుటినేల.
బొమ్మరిండ్లాయెనా భూరిఫేనాండజ జాధారమైతనరు కేదారచయము
నీకువిహరింప వసతులై నిన్వాటిలెనె। చిన్నపొలములు బ్రాహ్మణక్షేత్రమునకు
ఘాతుకత్వంబుచేయు ముష్కరులుగలరె। కదలుమిటమూని దివిజ గంగాభవాని.

ఈ సూరకవి విషయమున నిటకఁ దెలిసినసంగతు లతఁడు సమకాలికులగు కవులతోఁ బెట్టుకొన్న వివాదములును, కవు లాండ్రోరులను దిట్టుకొన్నపద్యములును దక్క మఱి యేమియుఁ గానరావు. కాఁబట్టి యీ కథలనువిడిచి కవికృతగ్రంథములనుండి కొన్ని పద్యములనుమాత్ర మిందుదాహరించుచున్నాను.—

కవిజనరంజనము.

మ అమరద్వీపవతీపయోవిహరణప్రాంచత్సుగస్త్రీల వ
క్రమయాభ్రంకష మంటపాగ్రముల నిచ్చల్ క్రీడఁగావించు త
ద్రమణీహారము వేఱనేకుపఱుపన్ రాదంచుఁగా దివ్య రా
జముఖీపాళికిఁ దమ్మిచూలి యనివేషత్వంబుగావించుటల్.— ఆ. ౧.

శా. శయ్యాదంభమునన్స్మరాంతకుఁడు భూషాకైతవస్ఫూర్తి నే
నయ్యార్యారమణుండుదాల్చిరి భుజంగాధీశులన్ నీ యసా
హాయ్యప్రస్ఫుటధాటి కోర్వకనుచో నజ్జాస్యలాయోర్చ్వ వా
రయ్యాగంధసమీర ప్రోవఁగదవయ్యా యీ కురంగేక్షణన్.— ఆ. ౨.

మ. అలమన్ పైఁబలకాంకురాళి దరహాసాంకూరముల్కన్గవం
దోలఁకన్ మత్యపుటాంఘ్రు గండయుగళిందూఁగన్ గనత్కంకణం
బులుభ్రమోయన్ భుజమధ్యసీమరతనంపుందాళి తోర్నాఱుగాఁ
దలఁబ్రాల్వోసె లతాంగియాదలపయిన్ ధాత్రీశుఁ డత్యాదృతిన్.— ఆ. ౩.

రామలింగేశ శతకమునందలి పద్యములీవఱకే కొన్ని యుదాహరింపఁబడినవి. లక్షణ గ్రంథములగుటచే నాంధ్రనామశేష కవిసంశయవిచ్ఛేదములనుండి కవితాధోరణిని జూపుటకుఁ బద్యముల నుదాహరించుట యుచితము కాకపోయినను, అందుండియు నొక్కొక్క చిన్నపద్యమును గైకొనుచున్నాను—

క. వెన్నడఁగి బీజమంజరి। వెన్నఁడ జరనూఁగమునకు వెలయును బేరై
కన్నులనం బర్వంబులు। కన్నులనన్ లోచనములు కంఠేకాలా.—ఆంధ్రశేష.

గీ. ఎఱుకగలవారె యనుచోట నెఱుకగలరె। నిట్టివారెయనెడిచోట నిట్టిరెయగు
చేయఁగలవారెయనుచోటఁ జేయఁగలరె। యనుచులోకప్రసిద్ధోక్తి యగునుశర్వ.
కవిసంశయవిచ్ఛేదము.

మంగళగిరి - ఆనందకవి.

ఈకవి వేదాంత రసాయనమనెడు నాలుగాశ్వాసముల పద్యకావ్యమును రచియించి దానిని నిడిమామిళ్ళ దాసయామాత్యుని కంకితముచేసెను. కవి క్రైస్తవమత మవలంబించిన నియోగిబ్రాహ్మణుఁడు. ఈతఁడు తిమ్మయామాత్యుని పుత్రుఁడు; ఆత్రేయగోత్రుఁడు కవి కృతిపతి తన్నుఁగూర్చి పలికినవిధము నిట్లు చెప్పుకొన్నాఁడు—

సీ. ఒకవంక నిగమాగమోజ్జ్వలాతిశయార్థ విధివాదకౌశల ధ్వనికాయ
మొకచాయ న్యాయశాస్త్రోదాత్త వాక్యప్రసంగ కృతివిద్వత్ప్రజావితాన
మొకట్రేవ సంస్కృతప్రాకటాంధ్రభాషాకవిత్వ ప్రవీణకవిప్రకాండ
మొకచెంత సప్తస్వరోద్గీత గీతికావైచిత్రి విస్ఫురద్వైణికౌఘ
మల్లనిల వజ్ర కౌక్షేయకోపమాన । వైభవస్ఫూర్తి నాకశుభవాసరమున
మహితగుణపాళి దాసయామాత్యమౌళి । ప్రమదముప్పొంగఁ జేరోలగమునసుండి

మ. నను సర్వేశపదాంబుజద్వయ నితాంతధ్యాన పారీణు భూ
రినయోపేతచరిత్రు మంగళగిరి శ్రీవంశవారాశి పూ
ర్ణనిశానాథు సుధీజనాభిహితు నానందాఖ్యు సద్గ్రంథ క
ల్పను సాహిత్యకళావిశారదుని బిల్వంబంచి పల్కెంగృపన్.

చ. తరుముఖ సప్తసంతతు లుదారత నెచ్చటనిల్ప నచ్చటన్
బరఁగు సమస్తదిక్కులకుఁ బ్రాఁకగు భావరసానుకూల వా
గ్గరిమఁదనర్చు సత్కృతిముఖంబున వానికిఁ దారకేందు
భాస్కరులు గలంతకాలమనిశంబుఁ గరంబుఁ బ్రసిద్ధి చెల్వగున్.

ఇతఁడు లాక్షణికాగ్రగణ్యుఁడయిన ప్రబంధకవి పేరునుబట్టి తోఁచునట్లిది వేదాంత గ్రంథముగాక మతస్థాపకుఁడయిన యేసుక్రీస్తుయొక్క చరిత్రముగా నున్నది. ఈపుస్తకము నిర్దుష్టమయి మృదుమధురమైన ప్రబంధపాకమునఁ జేయఁబడియున్నది. ఇందలి వర్ణనలేవిషయమునను బూర్వప్రబంధములలోని వర్ణనలకుఁ దీసిపోవు. బ్రౌన్ దొరగారీకావ్యము ౧౭౦౦వ సంవత్సర ప్రాంతమున రచియింపఁబడినట్లు చెప్పిరి కాని, కవి కృతిపతియైన దాసామాత్యుని సోదరుఁడగు రాజప్పను వర్ణించుచో

మ. మదిరాక్షీమదనుండు రాజపమహామంత్రీంద్రుఁ డుద్యన్మహా
మ్మదలీఖాను కృపానుబద్ధ మదవన్మాతంగ మాణిక్య హా
రదుకూలాదిక సత్కృతిం ద్రిదశవర్యస్ఫారసామ్రాజ్య ల
క్ష్మిఁ దనర్చెన్బుధకోటి పేర్కొనఁగఁ బుచ్చేర్పట్టణాధ్యాసియై.

అను పద్యములో నతఁడు కర్ణాటకపు నబాబగు మహమ్మదల్లీచేత సత్కారమును బొందినట్లు చెప్పియుండుటచేతను, ఈ మహమ్మదల్లీ ౧౭౪౯ వ సంవత్సరమునఁగాని సింహాసనమునకువచ్చి యుండకపోవుటచేతను, వేదాంత రసాయనము ౧౭౫౦ వ సంవత్సరమునకు తరువాతనే రచియింపఁబడినదని నిశ్చయింపవలయును. ఈ కవి కూచిమంచి తిమ్మకవి మొదలయినవారికాలములోనే కృష్ణామండలమున నుండినవాఁడు. కృతినాయకుఁడు బందరుపురములో నధికారముచేసిన ట్లీ క్రిందిపద్యమువలనఁ దెలియ వచ్చుచున్నది.

మ. ప్రకటారాతిచమూ భయానక ఘనప్రాకార ఖేయంబులన్
సుకరశ్రీఁదగు బందరాఖ్యనగరిన్ సొంపొందు దీనార్థి క
ల్పక భూజంబన రాసమంత్రి రుచిశుంభద్రత్నజాంబూనదా
దిక వస్త్రప్రకరాన్వితాయతనుఁడై ధీరుల్ ప్రశంసింపఁగన్.

వేదాంతరసాయన కృతికర్తయు కృతిభర్తయు నిరువురును శ్రైవైష్ణవమత ప్రవిష్టులయిన నియోగిబ్రాహ్మణులు. వేదాంత రసాయనముయొక్క యొక్కొక్క యాశ్వాసము నుండి యొక్కొక్కపద్యము నిందుదాహరించుచున్నాను—

చ. జగదుపకారకారక విశాలసమస్తపదార్థకల్పకుం
డగునతనిం బరాత్పరు మహామహు సర్వశుభస్వభావు ప్రము
క్కఁగఁదగుగాక యాతఁడిలఁగల్గఁగఁ జేసినవానిపూజ స
ల్పఁగ దురితంబు లంటుననిపల్కుట యొప్పు నసంశయంబుగన్.— ఆ. ౧.

చ. ఘనతరపాపపుణ్య ముఖకార్యసమాచరణ స్వతంత్రతన్
గానినమనంబు మానవునకుం బొసఁగందగు లేనిచో జగం
బున సుకృతాఘము ల్నరక మోక్షపదంబులు గల్గవంచనం
జనును బితజ్ఞసంతతి నసంశయ వాక్యవిజృంభణంబునన్.— ఆ. ౨.

చ. చనిసెలయేటిమొత్తములఁ జందనశైలము నుద్విలోల కాం
చనకురువిందచందన రసాలము ఖ్రము సమీపగోస్తనీ
ఘనతరకాయమానములఁ గప్రపుఁ దిన్నియలన్ లతానికే
తనముల సంచరింపుచునతండు పరాత్పర చింతనంబునన్.— ఆ. ౩.

ఉ. వార లవార్యకౌతుక నివాసమనోంబుజులై జగజ్జనా
ధారు నయప్రచారు సముదారుని నమ్మరియాకుమారునిన్
ఘోరపుస్త్రీవధ్రూనున విపద్దశలం బొరయించినట్టి ని
ష్కారణవైరులన్ సరకుగాఁ గొనకించుక యొల్లదిక్కులన్.— ఆ. ౪.

జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. (౫౮౮-పుట శేషము.)

ఆ రెండుదినములయందును మాత్రము హెచ్చుతగ్గులులేక సమపరిమాణము కలవిగానుండును ఫాల్గునమాసములో సూర్యుఁడు మేషరాశియందుఁ బ్రవేశించెడు మేష సంక్రాంతినాఁడును, భాద్రపదమాసములో సూర్యుఁడు తులారాశియందుఁ బ్రవేశించెడు తులా సంక్రాంతినాఁడును, మాత్రము రాత్రియు పగలును సరిగా ముప్పదేసి గడియలచొప్పున సమపరిమాణము కలవిగానుండును అటుతరువాతననఁగా ఫాల్గునమాసము దాటినదిమొదలుకొని చైత్ర.వైశాఖ జ్యేష్ఠమాసములయం దంతకంతకహః పరిమాణము హెచ్చుచు నాషాఢ శ్రావణ భాద్రపదమాసములలో క్రమక్రమముగా హెచ్చినది తగ్గి సమపరిమాణమునకు వచ్చుచుండుటయు, భాద్రపదమాసము దాఁటినది మొదలుకొని యాశ్వయుజ కార్తిక మార్గశిరమాసములయం దంతకంతకహఃపరిమాణము తగ్గుచు పుష్య మాఘ ఫాల్గుణమాసములలో క్రమక్రమముగా తగ్గినది హెచ్చి సమ పరిమాణమునకు వచ్చుచుండుటయు, సంభవించుచున్నది దివా పరిమాణము హెచ్చుచు వచ్చినప్పుడు రాత్రి పరిమాణము తగ్గుచువచ్చుననియు దివాపరిమాణము తగ్గుచువచ్చినప్పుడు రాత్రి పరిమాణము హెచ్చుచువచ్చుననియు చెప్పనక్కఱలేకయే యెల్లవారు నూహించుకోఁగలరు అంతేకాక వేసవికాలములో.పగలు ప్రొద్దెక్కువయయి రాత్రి తక్కువగానుండుటయు చలికాలములో పగలు ప్రొద్దు తక్కువయి రాత్రి యెక్కువగా నుండుటయు నెల్లవారికి ననుభవసిద్ధమే. దీనినిబట్టి సూర్యకిరణము లధికకాలము భూమిమీఁద పడుచుండుటచేతనే వేసవికాలమునందు వేఁడిమి దుస్సహముగానుండు ననియు, సూర్యకిరణము లల్పకాలము భూమిమీఁద పడుచుండుటచేతనే శీతకాలమునందు వేఁడిమి తక్కువయయి చలి యధికమగుననియు బుద్ధిమంతు లూహించి తెలిసికోవచ్చును ఇట్టిభేదములులేక సూర్యకిరణము లెల్లప్పుడును భూమధ్యరేఖమీఁద సరిగా నిలువుగా పడుచుండుపక్షమున, భూమధ్య రేఖాసమీపమున వాసముచేయువా రెల్లకాలమును దుస్సహతాపముచే మలమలమాడుచుండుటయు భూమధ్యరేఖకు దూరప్రదేశములయందు వసించువా రెల్లకాలమును దుర్భరశీతముచేత వజవజవడఁకుచుండుటయు సంభవించును. కాఁబట్టి యట్టి వైపరీత్యము కలుగకుండుటకే జీవదయాపరుఁడైన యీశ్వరుఁడీయేర్పాటుచేసి కాలభేదములను గలిగించియున్నాఁడు. వేసవికాలములో సూర్యుఁడు మన భూమికి సమీపముగానుండి తాప మధికముచేయుననియు, శీతకాలములో దూరముగానుండి చలి యెక్కువచేయుననియు, తెలియనివా రనుకొందురుగాని వారి యూహ సరియైనదికాదు నిజముగా మనకు సూర్యుఁడు వేసవికాలమునకంటె శీతకాలమునందే ముప్పదిలక్షలమైళ్లు చేరువగానుండును. కిరణములు నిలువుగా సమరేఖయందు పడినప్పు డుష్ణమెక్కువగా నుండుటయు, ఓరలనుండి

ప్రక్కగా పడునప్పు డుష్ణము తక్కువగానుండుటయు, తటస్థించునుగాని దూర సామీప్యములనుబట్టి యెంతమాత్రమునుగాదు. దీపము నెత్తిమీఁద మూరెడు దూరములో చేయిపెట్టినను వేఁడి యెక్కువగానుండుటయు, ప్రక్కలను బెత్తెడు దూరములో చేయి పెట్టినను వేఁడిలేకుండుటయు, చూచినవారికీవిషయము చక్కఁగా బోధపడవచ్చును. వేసవికాలములో సూర్యుఁ డించుమించుగా మన తలమీఁదనుండుటనుబట్టి కిరణములు నిలువుగా పడుటచేత వేఁడిమి హెచ్చుగానుండును; శీతకాలములో ప్రక్కలనుండి పడుటచేత వేఁడిమి తక్కువగానుండును. ఇట్టి శీతోష్ణభేదముల కివిగాక యితర కారణములునుగలవు

---

౪ అంగారకుఁడు.


అంగారకగ్రహము లఘుగ్రహములలో నాలవదయి కడపటిదిగానున్నను, భూమికి వెలుపలనున్న గ్రహములన్నిటిలో మొదటిదిగానున్నది. ఇది భూమికి వెలుపలనున్నను భూమికంటె పెద్దదిగాక భూమికంటెను భూమికి లోపలనున్న శుక్రునికంటెను భూమికి వెలుపలనున్న సమస్త గ్రహములకంటెను చిన్నదిగానున్నది ఇది పరిమాణములో భూమిలోనేడవవంతేయున్నను, బుధునికంటె ద్విగుణమును చంద్రునికంటె సప్తగుణములును పెద్దదిగానున్నది అంగారకుని వ్యాసము ౪౧౨౮ మైళ్లు; అందుచేత నిది భూమి వ్యాసములో సగముకంటెఁ గొంచెము హెచ్చుగానున్నది అంగారకగ్రహ మొక్కసారి యాత్మ ప్రదక్షిణము చేయుటకు ౨౪ గంటల ౪౦ నిమిషముల కాలము పట్టును. కాఁబట్టి యచ్చటివారి దినము మనభూమియందున్నవారికంటె నలువది నిమిషములు హెచ్చుగానుండును. వెలుపలనుండుటవలన భూకక్ష్యకంటె నంగారక కక్ష్య పెద్దదగుటచేత, అంగారకునికి సూర్యునిచుట్టును తనకక్ష్యలో తిరిగివచ్చుటకు ౬౮౭ దినములుపట్టును అందుచేత నంగారకునిలో నొక సంవత్సరము దాదాపుగా మన రెండుసంవత్సరములతో సమానముగానుండును. అంగారకునిగతి భూగతికంటె మందమయి సెకను (విలిప్త) కు దాదాపుగా పదునేను మైళ్లనఁగా గంటకు ౫౪౦౦౦ మైళ్లు చొప్పుననుండును. గ్రహమునకు సూర్యునినుండి దూర మధికమయినకొలఁదిని సూర్యాకర్షణము తక్కువగుచుండుటచేత తదనుగుణముగా దాని వేగమును తగ్గుచుండును. ఈ హేతువుచేతనే మన పూర్వులా కాలమునందుఁ దెలిసియున్న గ్రహములన్నిటిలోను సూర్యునికి దూరముగానున్న గ్రహమునకు మెల్లగా నడుచువాఁడని యర్థమిచ్చెడు శనైశ్చరనామమును పెట్టియున్నారు అంగారకుని గతిలో బహుభేదములున్నవిగాని మొత్తముమీఁద గంట కేఁబదియైదువేలమైళ్లచొప్పున నడుచుచు సూర్యుని

నుండి యంగారకునికిఁ గల దూరము ౧౩౯౦౦౦౦౦౦ మైళ్లు; ఉచ్చస్థానమునందు ౧౫౨౦౦౦౦౦౦ మైళ్లును, నీచస్థానమునందు ౧౨౬౦౦౦౦౦౦ మైళ్లును, ఉండును. అంగారక గ్రహము భూమికి మిక్కిలి సమీపమునకు వచ్చినప్పుడు ౩౫౦౦౦౦౦౦౦ల మైళ్లదూరములోను, మిక్కిలి దూరమునకుఁ బోయినప్పుడు ౨౫౬౦౦౦౦౦౦ ల మైళ్ల దూరములోను, ఉండును.

ఇతరగ్రహము లన్నిటికంటెను మన కంగారకునికి గూర్చి యధికముగాఁ దెలిసి యున్నది. జ్యోతిశ్శాస్త్రవేత్త లంగారకబింబమును చక్కగా శోధించి యక్కడి దేశములకును సముద్రములకును పేరులుపెట్టి పటములు ప్రచురించియున్నారు. అంగారకునికిని భూమికివలెనే వాతావరణము కలదుగాని యందు మేఘము లల్పముగా నుండును. ఆ యున్న మేఘములు సహితము సూర్యోదయాస్తమయ సమయములయందుమాత్రమే కొంచెము క్రమ్ముకొని యెండయెక్కినకొలఁదిని వేఁడిమిచేత చెదరిపోయి మధ్యాహ్నమున కదృశ్యములగును. అందుచేత నట్టిసమయములయందు దూరదర్శక యంత్రముతో బింబమును చక్కఁగా శోధింపవచ్చును. అంగారకునిలోను బయళ్లును పర్వతములును గలవు; వానలుకురియును; ఋతుభేదములన్నియు భూమిమీఁదవలెనే యుండునుగాని వాని కాలప్రమాణముమాత్ర మధికముగా నుండును. అంగారకుని చంద్రునికివలెనే కళాభేదములున్నవిగాని ప్రకాశింపనిభాగ మెప్పుడో కొంచెముగాఁగాని పూర్ణముగా భూమివంక తిరుగకపోవుటచేత వృద్ధిక్షయభేదములు మన కంతగా కనఁబడవు. అంగారకునిలో స్థలజలవిభాగములున్నను భూలోకమువలెఁగాక జల మల్పముగాను స్థల మధికముగాను ఉన్నది. మన మన భూమిమీఁదవలెనే యక్కడను ధ్రువసమీపములయందు మంచు పేరుకొనియుండి యిక్కడినుండి చూచుటకు రెండు తెల్లని చుక్కలవలెఁ గనఁబడును. ఇక్కడవలెనే యక్కడను సూర్యకిరణ ప్రసారమువలన మంచు కరఁగుచుండుటచేత సూర్యునివంకఁ దిరిగియుండు ధ్రువమువద్దనుండు తెల్ల చుక్క చిన్నదిగాను రెండవది పెద్దదిగాను పర్యాయమున మాఱుచుండును. మన భూమికి చంద్రుఁడున్నట్టుగా నంగారకుని కుపగ్రహము లేదనియు, అక్కడ రాత్రి యంతయు చీఁకటిగానే యుండుననియు, కొంతకాలము క్రిందటివఱకు భావించుచుండిరి; కాని ౧౮౭౭ వ సంవత్సరమునం దంగారకునిచుట్టును రెండు చిన్న యుపగ్రహములు తిరుగుచున్నట్టు కనిపెట్టఁబడినవి. అందొకటి యంగారకునికి ౧౪౫౦౦ మైళ్ళదూరములోనుండి ముప్పదిగంటల పదునెమిది నిమిషములలోనే యొక్కసారి చుట్టును తిరిగివచ్చునదిగాను, రెండవది ౫౮౦౦ మైళ్ళదూరములోనుండి యేడుగంటల ముప్పదితొమ్మిది నిమిషములలోనే యొక్కసారి చుట్టును తిరిగివచ్చునదిగాను, ఉన్నవి.

ఒక్కరాత్రియే యిద్దఱుచంద్రు లుదయించి ప్రకాశించుచు నందొక్కచంద్రుఁడు రాత్రి కడచనకమునుపే యుదయించి యస్తమించుచుండఁగా రెండవచంద్రుఁ డధిక కాలము ప్రకాశించుచుండఁగా నాలోకమున వసించి చూచువారి కెంత మనోహరముగానుండునో! గ్రహమునకు సూర్యునినుండి దూరము హెచ్చయినకొలఁదిని కాంతి తక్కువగుచుండుటచేత తగినంత వెలుతురు కలుగుటకయి చంద్రుల సంఖ్య యధికముగా కావలసివచ్చుచుండును. అందుచేతనే పరమదయాపరుఁడయిన యీశ్వరుఁడు మనకొక్క చంద్రునిచ్చి యంగారక లోకములోనుండు వారికిద్దఱు చంద్రుల ననుగ్రహించియున్నాఁడు. సూర్యునినుండి బృహస్పతికిఁగల దూరము మఱియు నధికమగుటచే బృహస్పతికి నలుగురు చంద్రులును, శనైశ్చరునిదూర మంతకంటెను హెచ్చగుటచేత శని కెనమండ్రు చంద్రులును, ప్రసాదింపఁబడియున్నారు. తమతమకక్ష్యలలో రెండుగ్రహములు సూర్యుని కొక్కప్రక్కనే యున్నపక్షమున గ్రహసమాగమమనియు. అవి యొండొంటితో సరిగా సమసూత్రమునందున్నపక్షమున గ్రహయుద్ధమనియు, చెప్పఁబడును. గ్రహములయొక్క యిత్యాదిస్థానముల నాధారపఱచుకొని పూర్వులు జాతక ముహూర్త ప్రశ్నగ్రంథములను కల్పించినారు. ఇట్టి పుస్తకములయందలి విశ్వాసమిప్పుడు బహుదేశములలోపోయినది. గ్రహనక్షత్రాదులన్నిటిలోను అంగారకుఁడు మిక్కిలి యెఱ్ఱగా కనఁబడుటచేతఁ బూర్వకాలమునం దీగ్రహ మనేకులకు భయంకరముగానుండెను. అందుచేత జనులు దీనిని పాపగ్రహమనియు క్రూరగ్రహమనియు వాడుచువచ్చిరి. సిద్ధాంతకర్తయైన వరాహమిహిరుఁడు సహితము తన బృహజ్జాతకమునందు గ్రహనామములను జెప్పుచో "ఆరో వక్రః క్రూరదృక్చావనేయః" అని భూపుత్రుఁడయిన యీ యంగారకునికే క్రూరదృక్కని పేరు పెట్టియున్నాఁడు. "క్రూరాభాను తమశ్శని ధ్వజకుజాః" అని కాలామృతమునందును శన్యంగారకులు క్రూరగ్రహములుగా చెప్పఁబడినారు. మనభూమికిఁగాని భూమిలోని జనులకుఁగాని యెప్పుడు నపకార లేశమయినను జేసి యెఱుఁగకపోయినను, శనికివలెనే యంగారకునకును లోకములోని యాపదలకెల్లను కర్తృత్వము నారోపించి పలువురు పలుగ్రంథములయందు నిందించుచువచ్చిరి ఇదివఱకేకీడును జేయకపోయినను, మన భూమివంటి గోళముగాక మనవా రారోపించునట్లంగారకుఁడు ప్రాణముగల యొక క్రూరగ్రహమయి మనవారు చేయు దోషారోపణములెల్ల వినఁగలిగినయెడల నట్టి నిష్కారణ దూషణమునకు శిక్షగా పగతీర్చుకొనుటకయి యెట్టి కీడునైనను జేయవలసియే యుండునుగదా! అంగారకుఁడు భూమివంటి గోళమేయయినందున నంగారకునివలనఁగాని మఱి యేగ్రహమువలనఁగాని యే కీడును మనకెప్పుడును గలుగఁబోదు.

ఈ క్రింపటములో నంగారకునిరూపము చూపఁబడినది—



ఇందున్న రెండుబింబములలో నొకటియొకప్పుడును, ఇంకొకటి యింకొకప్పుడును, ౧౮౭౩ వ సంవత్సరమున నంగారకునిఁబట్టి వేయఁబడినవి

అంగారకగ్రహము మనదృష్టి కెఱ్ఱగాఁ గనఁబడుచున్నను, యంత్రసాహాయ్యమునఁ జూచునప్పుడు కొంతభాగ మెఱ్ఱగాను కొంతభాగ మాకుపచ్చగాను కనఁబడుచున్నది. అందెఱ్ఱగానుండుభాగము స్థలప్రదేశము; ఆకుపచ్చగానుండుభాగము జలప్రదేశము. స్థలమెఱ్ఱగానుండుట కక్కడిది జేగురువంటి యెఱ్ఱచెక్కనేలయని కొందరూహించుచున్నారు, కొంద ఱక్కడిగడ్డియు వృక్షములును పూచిన మోదుగులవలె నెఱ్ఱగానుండు ననుచున్నారు. ఆకులెఱ్ఱగా నుండునప్పుడు చిగుళ్లేవర్ణము కలవిగా నుండునో! అంగారకుఁడు మనకు మిక్కిలి చేరువగానున్నప్పుడు సూర్యకాంతిలో సహితము కనఁబడును. రెండేసిసంవత్సరముల కొక్కపర్యాయము కొన్నిమాసము లంగారకుఁ డెఱ్ఱగా కెంపువలె రాత్రికాలమునం దంతటను కనఁబడును. అటు తరువాత నంతకంత కాకాశ మధ్యభాగమునుండి ప్రక్కకుజాఱుచు వేగవేగముగా నస్తమించుచు క్రమక్రమముగా తక్కువకాంతికలదయి కొంతకాలము రాత్రి యత్యల్పకాలముమాత్రమే కనఁబడుచు కొన్ని నెలలయినపిమ్మట రాత్రి యుదయించుట మాని

పగలే యుదయించి యస్తమించుచు నేత్రగోచరము కాకుండును. ఇట్టిసమయముల యందు సూర్యుని కావలిప్రక్కను బహుదూరముననుండును. అంగారకగ్రహము పదునేను సంవత్సరముల కొకొక్కపర్యాయ మత్యధిక కాంతితోఁ గనఁబడుచుండును. కక్ష్యాభేదములనుబట్టి భూమి పదునేనుపర్యాయములు సూర్యునికిప్రదక్షిణములు చేయునప్పటి కంగారకుఁ డెనిమిదిపర్యాయములు సూర్య ప్రదక్షిణములు చేసి భూసమీపమునకా కాలములోననఁగా పదునేనేసి సంవత్సరముల కొకొక్కపర్యాయము వచ్చుచుండును. ఈప్రకారముగా ౧౮౯౨ వ సంవత్సరమునం దంగారకుఁడు భూమి కత్యంతసమీపమునకువచ్చెను; అంతకుఁబూర్వము ౧౮౭౭ వ సంవత్సరమునం దొకసారివచ్చెను; ఆ సంవత్సరములోనే యంగారకుఁ డత్యంత రక్తకాంతితోఁ బ్రకాశించుచున్నప్పు డాతని యుపగ్రహములైన చంద్రబింబములు రెండును కనిపెట్టబడినవి; దానికిఁ బూర్వమంగారకుఁడు ౧౮౬౨ వ సంవత్సరములో భూమి కత్యంత సమీపమునకువచ్చెను. శుక్రక్రాంతి సమయమునందుమాత్రమే కాక యంగారకగ్రహ మిట్లు భూమిని సమీపించునప్పుడు సహితము దానినిబట్టి భూమికిని సూర్యునికినిగల దూరమును నిర్ణయింపవచ్చును. ౧౮౭౭ వ సంవత్సరమున వేసిన గణననుబట్టి సూర్యునికిని భూమికిని గల దూరము ౯,౨౮,౦౦,౦౦౦ ల మైళ్లు.

ఏడవ ప్రకరణము.

గురుగ్రహములు.

లఘుగ్రహములకును గురుగ్రహములకును నడుముగా నల్పగ్రహావళీ యనఁబడెడు సూక్ష్మములయిన గ్రహములయొక్క గుంపొకటి కలదని మనము వెనుకనే తెలిసికొనియున్నాము. అవి మిక్కిలి చిన్నవయినందుచేతను వానిలో మిక్కిలి పెద్దదానిని గొనిపోయి గ్రహములన్నిటిలోను మిక్కిలి చిన్నదయిన బుధగ్రహము ముందుపెట్టినను, అది యేనుఁగుముందటి యెలుకవలెనగును. ఇవి తిరిగెడు కక్ష్యలయొక్క యావరణము పదికోట్లమైళ్లకంటె నెక్కువ వెడల్పుకలదిగానున్నది. వానికక్ష్య లొకదాని కొకటి సమక్షేత్రమునందుండక యొకదానికొకటి వంపుగా నానావిధముల నల్లిబిల్లిగా నల్లుకొనియుండును ఈ యల్పగ్రహములలో సూర్యునికి మిక్కిలి చేరువగానున్నవి తమ కక్ష్యలలో సూర్యునిచుట్టును తిరుగుటకు మూడునాలుగు సంవత్సరములు పట్టును; మిక్కిలి దూరముగా నున్నవానికి సుమా రాఱుసంవత్సరములు పట్టును.

ఈ గుంపులో క్రొత్తక్రొత్త గ్రహములను తఱుచుగా కనిపెట్టుచున్నారు ఇప్పటివఱకుఁ దెలిసినవి నూటిదాఁకనున్నవి. వానిలో మిక్కిలి పెద్దదానియొక్క వ్యాసమాఱునూఱు మైళ్లున్నది; మిక్కిలి ప్రకాశమానమైన దానివ్యాసము మున్నూఱుమైళ్లున్నది భూమి యంతపరిమాణము కలదగుటకు వానిలో పెద్దదానివంటివి పదునేనువేలు కావలెను ఈ యల్పగ్రహావళికి సూర్యునినుండి దాదాపుగా ౨౫౦౦౦౦౦౦౦ మైళ్లదూరమున్నది; ఈ దూరము మన భూమియొద్దనుండుదానికంటె సుమారయిదు రెట్లుండును. అందుచేత నక్కడికి సూర్యబింబము మనకుఁ గనఁబడుదానిలో నైదవవంతు వ్యాసము కలదిగా కనఁబడును ఈ యల్పగ్రహావళిని దాఁటిపోయినతరువాత నాకాశమున దూరముగా మొట్టమొదట బృహస్పతి కానఁబడును.

౧ బృహస్పతి.



ఇది గురుగ్రహములన్నిటిలోను మొదటిది. గురుగ్రహములలో మొదటిదగుట మాత్రమే కాక యిది గ్రహములన్నిటిలో మిక్కిలి పెద్దదిగా కూడనున్నది. బృహస్పతి యొక్క వ్యాసము ౮౬౦౦౦ ల మైళ్లు బృహస్పతివంటి గోళ మొక్కటి యేర్పడుటకు మనభూమివంటి గోళములు ౧౩౦౦ లు కావలెను. బృహస్పతిగ్రహము రూపము చేత నింతపెద్దదయినను, వేగముచేత నిదివఱకు వివరింపఁబడిన గ్రహము లన్నిటి కంటెను మెల్లఁగా నడుచునదిగానున్నది దీనిగతి సెకను (విలిప్త) కెనిమిదిమైళ్లనఁగా

గంటకు ౨౬౦౦౦ల మైళ్లు. ఇది తక్కిన గ్రహవేగములనుబట్టి మెల్లఁగా సంచరించు నట్లు కనఁబడినను, మన భూమిలోని యినుపదారిమీఁద నతివేగముతోఁ బోయెడి యావిరి బండికంటె నే నూఱుమడుఁగు లధికవేగముతోఁ బరుగెత్తును. తన కక్ష్యలో నడుచునప్పు డొంటిగాఁబోవక బృహస్పతి దారితోడుగా నలుగురు చంద్రులను వెంటఁగొని మఱి ప్రయాణముచేయుచుండును ఆ నాలిగింటిలో నొక చంద్రబింబ మించుమించుగా మన చంద్రునియంతయు, తక్కిన మూడు చంద్రబింబములును మన చంద్రునికంటె పెద్దవిగాను, ఉండును. వానిలో మిక్కిలి చేరువగానున్నది మన చంద్రుఁడు మనకుండుదానికంటె బృహస్పతి కధికదూరములోనే యున్నను, రెండు దినములలోపలనె బృహస్పతినిచుట్టివచ్చును; వానిలోఁ గడపటిది పదిలక్షలమైళ్లకంటె నధికదూరములోనున్నను, అది యొక్కసారి బృహస్పతిని చుట్టివచ్చుటకు పూర్తిగా పదునేడు దినములైన నక్కఱలేదు బృహస్పతి తన యక్షముమీఁద నాత్మప్రదక్షిణ ములు బహువేగముగాఁ జేయుచుండుటచేత గురు బి బమంత పెద్దదయినను పదిగంటల కాలములోపలనే యొక్కసారి తనయక్షముమీఁద తిరుగును. అందుచేత బృహస్పతి లోకములో దినప్రమాణము మనభూమిమీఁదవలె నిరువదినాలుగుగంటల కాలము కాక తొమ్మిదిగంటలయేఁబదియైదు నిమిషములకాలమే యయియుండును. బృహస్పతిలో దినము లింతచిన్నవయినను, సంవత్సరములు చిన్నవికావు బృహస్పతిగ్రహము మిక్కిలి పెద్దదగుటచేత తనకక్ష్యలో నొక్కసారి సూర్యునికి ప్రదక్షిణముచేసి వచ్చుటకు దాదాపుగా మన సంవత్సరములు పండ్రెండుకావలెను బృహస్పతిసంవత్సరము నకు మనవి ౪౩౩౨ దినముల ౧౪ గంటలు. బృహస్పతి సూర్యునికి మిక్కిలి దూరముగా నున్నప్పుడు ౫౨౦౦౦౦౦౦౦ మైళ్ళలోను, మిక్కిలి చేరువగా నున్నప్పుడు ౪౬౨౦౦౦౦౦౦ మైళ్ళలోను, ఉండును బృహస్పతికిని మనభూమికిని గల దూరము ౫౯౧౦౦౦౦౦౦ల మైళ్లు; మిక్కిలి దూరముగా నున్నప్పుడు ౬౧౬౦౦౦౦౦౦ మైళ్ళు; మిక్కిలి చేరువగానున్నప్పుడు ౩౬౫౦౦౦౦౦౦ మైళ్ళు

సమస్త గ్రహకోటిలోను మిక్కిలి పెద్దదయిన బృహస్పతిబింబము చుట్టును వాతావరణమున్నది. ఆ వాయువు మన భూమిమీఁది వాయువువలెఁగాక యెక్కువ సాంద్రత గలదయి యెప్పుడును దట్టమయిన మేఘములతోఁ గప్పఁబడియుండును. అందుచేతనే జ్యోతిశ్శాస్త్రజ్ఞులు బృహస్పతిని చక్కఁగా శోధించి స్వరూపస్వభావాదులను నిశ్చయముగాఁ దెలిసికొనుటకుఁ గొంత ప్రతిబంధము కలుగుచున్నది. బృహస్పతిగ్రహము గ్రహములన్నిటిలోను పెద్దదయినను సూర్యునికంటె మాత్రము వేయిమడుఁగులు చిన్నది

 (సశేషము) కం. వీరేశలింగము.

రామాభ్యుదయము. (౫౮౦-పుట శేషము)

శా. అన్నా నీవు పులస్త్యవంశమణివై యాఖండలాదుల్ బళీ
యౌన్నత్యం బిది గాయనన్ బ్రతికి నీవయ్యో యిదేమీ యవి
చ్ఛిన్న ప్రాభవనాశహేతువు పరస్త్రీకాంక్ష చాలింపు మిం
తన్న న్నేలినవాఁడు రాముఁ డితరుల్ నాకుం దనూసంభవుల్.

క. ననుఁ దేఱి చూడఁ జెల్లదు। నినుఁ జేసిన బ్రహ్మకైన నిక్కువ మిది యీ
యనుచితపు నడక నాయువు। కొనసాఁగమి నెందు నీకుఁ గొఱగాదంటిన్.

వ. అది యట్లుండె వడిఁగలవాఁడ ననుకొంటివి గదా యాకర్ణింపుము.

ఉ. కానక యుండఁ దెచ్చితివి గాని యిటన్ననుఁ దెచ్చువేళ రా
మానుజు నైన నాకు నిమిషార్థము మార్కొని నిల్వవైతి గా
కానఁగవచ్చు నీ కదనకర్మము చౌర్యమె నీకు శౌర్యమౌ
నా నిఁక నిన్ను నీవ కొనియాడఁదగున్ క్రతుభుగ్భయంకరా.

ఉ. ఈ వెడమాయ లేమిపని యీ చెడుఁద్రోవ యిదేల రావణా
రావణ యిప్పుడైన రఘురాముని ముందఱ నన్నుఁ బెట్టి వా
చావినయంబెచాలు మణిసంఘులఁ గేలిడి నిల్వఁ గాచు ని
న్నావసుధేశమౌళికి దయారసశీతలముల్ కటాక్షముల్.

గీ. బ్రతుకు దెరువిది నీకు నీ బద్ధవైర। ముడిగి నామాట విను వినకుంటి వేని
వెనుక రఘువీరచాప మౌర్వీరవంబు। శ్రవణకటువది విన లేవు చలము వలదు.

మ. ప్రతిబాణప్రకరంబులన్ నిజముఖప్రాదుర్భవద్దుర్భరా
ద్భుతకీలాపటలాహులిన్ సురసురంబోఁ జెట్టుచుం జానకీ
పతిబాణంబులు ముంచెనేని శలభప్రాయుండ వీ వేమి చూ
చితి లంకాపురమున్ నిమేషమున భస్మీభూతమౌఁ జెప్పితిన్.

ఉ. కుత్తుక లెండియున్న యవి ఘోరముఖంబుల రామమేదినీ
భృత్తిలకంబు తూణములఁ బెట్టిన తూపులు ప్రాతిభట్య సం
పత్తి యపట్టినన్ గఱిచిపట్టి దురంబున నీయురంబు క్రొ
న్నెత్తురు వారవట్టు నిదినిక్కువ మింతకుఁ దాళఁజాలుదే.

క. అనినన్ విని తన యిరువది। కనుగ్రుడ్లన్ నిప్పులురులఁగాఁ ద్రిప్పుచు న
జ్జనకనృపాలాత్మజపై। ననిమిషరిపుఁ డుపుడుచంప నలిగి యనుచటన్.

గీ. ఎత్తివచ్చిన దేవేంద్రుఁ డెక్కినట్టి। మత్తకరిమీఁద నెత్తిన రిత్తకేలు
చెంగటనె నవ్వఁగా నీకృశాంగిమీఁద। నెత్తిన నదేల నిగుడు నాకత్తికేలు.

క. మగసింగంబితఁ డనఁదగి । దిగిభమదోద్దండగండ దృఢమస్తకముల్
వగులంబాడిచిన పిడికిట । మగువకుఁగా వాఁడివా లమర్చిననగరే.

క. అఁయచ్చటిపైకావలి । పెనురక్కసవక్క్రాంద్రఁ బిలిచి తినుండి
వ్వనితనిఁక రెండుసెలలగు । దనుకంజూచి యనిచెప్పి దైత్యుఁడువోయెన్.

ఉ. పోయినపిమ్మటన్ జనకపుత్త్రి నదల్పులఁ గక్కసింపఁగాఁ
బోయెడిరాక్షసీ నిచయముంగని క్రమ్మఱఁబిల్చి రాఘవ
ప్రేయసికై దశాననునిపేరటఁగఁ గలఁగంటిఁబోకుఁడీ
యాయమ త్రోవనంచుఁ ద్రిజటాహ్వయ దానవి మాన్పెఁదత్వగల్.

వ. అప్పుడప్పడమి పట్టఁతి గారాపుఁగూఁతురంతవడియు వెతలకుండంగట్టిన కన్నీటికిన్ గాలువలుదిద్ది యాహారఘుపీరనీయమ్ములకుంగన్నులుగలవు గదా యెంఁదుచనియేఁగర్జం బీడేర్చుకొని రాఁజాలవవి గలిగియు లంకనిరంకుశ జ్వాలాలీఢమై నీఱు గాకుండుటకు ను పితవాహ నారూఢనైయేను దేవరంజేరకుండుటకు వెఱఁగయ్యెడుఁదూణీరంబులు రిత్తలయ్యెనే లేక యివ్విచారంబుపుట్టదో యెట్టువట్టుదుఁ బ్రాణంబులనని వెండియు.

క. తనవారికి మాసద్వ్యయ । మని గడువిడెఁగాని మానవాధముఁ డిపుడే
తినుమని సెలవిచ్చిన గొ । బ్బున నాకీలోడుసుమాలిపోవచ్చుఁగదా.

క. అనివగఁ బొగులఁ ద్రిజటా । దనుజాంగన కన్నకలకుఁ దగఁదనకున్ డా
కనుఁదమ్మిచుదరఁగా నిది । యనుఁ జూచెదనని యొకింత యాఱడియుండెన్.

ఉ. అప్పుడువేళగాఁ దెలిసి యచ్చెరువారఁగ మోడ్పుఁగేలుతో
గుప్పున ప్రేమలప్రాలి రఘుకుంజరు సేమపువార్తమున్నుగాఁ
జెప్పి తదంగుళీయకము చేతికినిచ్చి సమీరనందనుం డ
ప్పుడుఁ బోఁడికాత్మ వినయానుగుణంబుగ మ్రొక్కి నిల్చినన్.

క. ఆయుంగరంబు గనుఁగొని । తోయజముఖి మోహమూర్ఛఁ దూకొనియుండెన్
గాయము నిపతిత లతికా । ప్రాయముగాఁ గొంతవడి ధరా భాగమునన్.

వ. అంతటం దెలసికూర్చుండి.

క. తనశిరముమీఁదనిడుకొనుఁ । గనుఁగవ నద్దికొనుఁ జల్లకన్నీటం దోఁ
చు నెదనునుచు నమ్ముద్రిక । మనసునఁ దనప్రాణవిభుని మాటుగఁదలఁచున్.

సీ. కెంగేలనిడి కోమలాంగుళీ ఘర్మతోయంబున నభిషేకమాచరించి
నగవారవికసించు మొగముపై జిగిపేరి లలితనూతన దుకూలంబుచాది
గ్రక్కున నవతటిత్కళికలు నైకొన్నపువ్వారు చూపులఁ బూజచేసి
సహజమాధుర్యమై సంభవించిన ప్రణయరసంపు టమృతోపహారమిచ్చి

ప్రాణవిభుఁడు రామభద్రుండు శ్రీహస్త । మునధరించునట్టి ముద్దుటుంగ
రమున కివ్విధమున సముచితభంగుల । నుపచరించె నప్పయోజగంధి.

వ. అప్పుడప్పావని యా వనీదేశంబున నప్పలలాశినీజాలంబులోన దురవస్థం బొరయుచున్న యన్నేల ప్రోయాలిచూలిపాటు గీటునం బుత్తునేఁటితోనని లంకపై నవుడు కటుమచున్నట్లుండె నప్పురంధ్రియు తెప్పార్పక నమ్ముద్రిక నిరీక్షింపుచుండె నాలోన.

ఉ. ఉగ్రధనుర్విభేదనున కోమణిముద్రిక నీవు నేనుఁ బా
ణిగ్రహణంబొనర్చి కరుణించుటకుం దగియున్నయున్కి య
వ్యగ్రమతిం దలంచికొని ప్రాణసఖి న్నమ్మఁబొఱవైవక
త్యుగ్రవిపద్దశన్మునిగియున్నదిగా యనిచూడవచ్చితే.

ఉ. ఈమణికాంతిచేత నిరులెచ్చటికో చనఁజేసి నీవు గా
వా మును రేలు నుంబయట వైతువు నీవికి నెగ్గుసేయు శ్రీ
రాముని ప్రేమల నాకలుకరా నటులం బ్రతికూలవయ్యె నా
హా మఱి నేఁడు నాకయితి వాపద వచ్చినవేళ ముద్రికా.

క. ఆకరుణా జలరాశికి । నీకుందగు నూర్మికా గణింపఁగ నాకున్
నీకతనఁగదా యిప్పుడు । శోకానలమాఱి చలువ చొప్పడె మదికిన్.

క. నసఁబాసియూరనుఁ జి । క్కినయినకులు ప్రేలనుండ కిటువచ్చితె యా
యన నలఁకువ దినదినమున్ । గనుఁగొనఁగా లేక ముద్రికా నను వెదకన్.

గీ. హారమంజీరవలయ కేయూరకుండ । లాదులవియుండఁగా నేమి యడవులకును
గరమనుసరించివచ్చి నీ కరణివిభుని । యొద్దనుండనె యో ముద్దుటుంగరంబ.

గీ. విశ్వలోకేశ్వరుఁడు రఘువీరుఁడిట్లు । పనికివత్తువటంచుఁ జేపట్టినపుడ
భూషణంబులు తలద్రొక్కి పూజఁగొంటి । చాలదే యో యలంకార చక్రవర్తి.

తరల. అనవరోధుని మునివిరోధిని నవ్విరాధునిఁగూల్చి వే
చను నెడంజనకావనీవరచక్రవర్తియనుంగు న
ల్లునికరాగ్రము వెంటఁజెందెదు లోహితాంబుభవంబులో
యన భవన్మణిరోచు లొల్కఁగదా తదాశ్రితముద్రికా.

క. ఘోరవిరోధునిగొని రఘు । వీరుఁడు కరమూఁచికొనుచు వేంచేయఁగ నాఁ
డీరత్నరుచి నవాస్ర । ధారవడసినట్లు తెరువుకడకుం బడుఁగా.

గీ. పలలభుక్ప్రాణపవమానపారణాప । రాయణంబైన రామదోర్దండఫణికి
గరళవైశ్వానరజ్వాలగాదె నీదు । ప్రాంతమాణిక్యమున విడివడిన డాలు.

క. ఈజాతికెంపుకేలుట । జాజిరజాజ్వల్యమానమగు విపినవిశ
ల్యాజాలజన్యకిరణస । మాజముతో మాఱుమలయుమాస్టీఁడుగదా.

ఉ. నాయలలేడినామదికి మక్కువఁగొల్పినఁ దెచ్చిపెట్ట రా
దాయని రామునంపితిఁగదా యెడదవ్వయిపోవ నప్పుడున్
శాయక ముద్రికా సుకృతపాకముచే సులభానుబంధనై
యాయనచెట్టవట్టుకొని యక్కఱతోఁ జననీకుఁగల్గెఁగా.

క. తెరువునజఘనపయోధర । భరమున నడుగలసి యుడఁగఁ బతియాఁతగ నే
కరమిచ్చునాకునవ్వలి । కరమదినీకాణయాచి గాయుంగరమా.

సీ. మొగముద్రిప్పిన వేగమునఁ జెక్కుపైఁజిందు శ్రవణకైరవధూళి చక్కఁదుడిచి
బిగువుతెప్పముసుంగు దీయుని కనుదోయి కలితలీలాహల్లకమునవొత్తి
చిఱునవ్వుతమకంబు చెల్లఁజెట్టనిమోవి కడిఁదిప్రాఁదెలనాకు మడుపొసంగి
పానుపుడిగఁబోయి బడలిక బొరసిన యడుగుఁదమ్ములనొప్పియారఁ నంటి
యినకులస్వామి కరము నన్ననునయించు। పలుకునకుమున్న తాన నాయలుకఁదీర్చు
నెప్పుడప్పుడయెటుఁగవే చెప్పవేమి । యూర్మికా యిపుడెటువలెనున్నయదియొ.

చ. చిటికెనవ్రేలిగోరునకు సేమమె తాఁగయిసేయుఁగావునన్
జిటిపొటిముచ్చటల్ దనుకఁ జెక్కులకుంగలవేదిప్రొద్దు తో
ల్లిటివి దలంచుకొన్నె లవలీదళసీమల వ్రాయఁజొచ్చెనో
కటకటముద్రికా మకరికాలతలిప్పుడు పువ్వుఁదేనియన్.

క. అడిగితిన నోనన్నని । వడిమూర్ఛిలి కొంతవడికి వైదేహికడుం
బాడవులుగా నానరించిన । తడికన్నులు దెఱచిచూచి తనమదిలోనన్.

[illegible]. పోయిదశకంఠుఁడిది యొక్కమాయపన్ని । పనిచెనో నన్నునిర్బంధపఱపనుచుఁ
జాలనమ్మిక పుట్టకన్నోలనున్న । వినయసంపన్నుఁ బవమానతనయుఁజూచి.

సీ. అయ్యనీనామధేయంబేమి యెప్పుడువెనుకకు మీరుంటువిషయమెద్ది
యినవంశమణియొద్ద నెవ్వారిసరబడిఁ గొలువునట్టితివెందు నిలిచియున్న
వారురాఘవులు తద్వర్ణచిహ్నంబులు తెలియునే యెటులనేతెంచితిటకు
జలధియడ్డముగాని సులభమార్గమొకండు కలిగెనో తావకాగమనమునకు
ననినఁదనతోడ వేర్వేర నతఁడుదెలుప । డింపుపడి జడలో రత్నమిందవనుచు
నిచ్చితెలతెలవారంగ వచ్చెగెలువు । మనిలజా యంచు దీవించి యనుపుటయును.

క. తల్లీనినువెఱపించుచు । విల్లెరెత్తించుకొనెడు వెఱబొమ్మలనీ
కల్లరిరక్కసిజంతల । త్రుళ్ళడఁతునె వనముపెరుకుదునె ముదులఁగదా.

వ. అనిమిన్నుముట్టుఁబెరిగిన నో మహాబలనందన వీరు నీ యుప్పటి యాకారంబునకు వెఱచి నామతుంగునకు వచ్చుచున్నవారు వీరిపై నలుగక యిదియొకటి మన్నించుమని యద్దేవి యానతిచ్చిన మహాప్రసాదంబని యద్దానవనీకరంబు త్రోవఁబోవక వనంబునకురికి యావానరవీరుండు.

సీ. క్షితివిలీలాశైల విధుకాంతకూటముల్ క్రీడాసరస్సులఁ బూడ్చివైచి
కలకలనవ్వుమేడలు పాడుగాఁద్రవ్వి శృంగాటకంబులు చిన్నఁబుచ్చి
కేతకీమందార కేసరాదుల దన్ని కెడపివీథులనెల్ల దడుకువాడిచి
పువ్వారుఁదీఁగెమేఁపులు కాలువలఁద్రొక్కి ప్రవహించు పన్నీరుపసరుచేసి
మాలకరులఁదోఁట నేలలోఁబూడిచి । వెలిఁదదీయ రక్షకులవధించి
ఘోరభంగిఁ దోరణారూఢుఁడైయార్చె । గగనమగల జగము దిగులుపడఁగ.

క. అనినదము వినియపుడు ద । శాననుఁ డిదియేమి తెలియుఁడాయనివెసన్
దానవులొకకొందఱుచని । వానరవరువార్త దెలిసివచ్చి యతనితోన్.

గీ. దేవ యొకవానరంబు లీలావనంబు । నేలమట్టంబుచేసి యాభీలవాల
మూఁచియాఁడెడుఁదనుఁజూచికోఁచవాఱు । రక్కసులనొక్కి తోరణంబెక్కినగుచు.

క. అనవుడు నతఁడేడ్గురు వా । హినిధవులన్ మంత్రిసుతుల నేడుగురిం బాం
డనిపంపెఁబంపుటయు వా । రనేకబలములు భజింప నరుదెంచి వెసన్.

వ. ప్రొద్దుకరకరంబొడిచి రాఁగాఁ బరాక్రమపరిపాకజాగరూకప్రతిభానుండై ప్రతిభానుండునుంబోలెఁ బవనసూనుండు తోరణాగ్రంబుననుండం గనుంగొని.

శా. ఆర్పుల్ నింగిఁజెలంగ నిష్ఠురనిశాతాస్త్రంబులం గప్పినన్
దర్పంబొప్పనతండు దవ్వులముమీఁదన్ వాలి ప్రాలంబు న
ల్లార్పుల్ గాడ్పులరేఁచ దంతి రథరథ్యవ్రాతముల్ చేతులన్
గోర్పిళ్ళ్యర్చుచు వచ్చుచున్నఁగని రక్షోనాథసేనాధిపుల్.

ఉ. ఏవురునొక్కయుమ్మడిఁ బయిఁబడి యేయఁ గరాళదివ్యబా
ణావళులెచ్చి రానాడిసి యుగ్రతమప్రదరాగ్నికీలముల్
వోవఁగరంబులం బులిమి పుచ్చుచు మారుతి యుగ్రదానవుల్
త్రోవనెదిర్చినం గెడపి త్రొక్కుచు నుక్కునదూఱి గ్రక్కునన్.

క. తలయెన్నియద్దశానను । దళవాయుల నొకరినొకరిఁ దప్పకయుండన్
గలయనఱచేతి చఱపుల । నలియంగా నడఁచెనడఁచినం గనికినుకన్.

ఉ. బాహుబలపిళ్లువంచుకొని బాణపరంపరసాఁగనాహవో
త్సాహముతో నమాత్యతనుజాతులు సూతుల వేగిరింపుచున్

సాహసికల్ మహారథులనం దన మీఁదికి దైత్యరాజి శే
జోహుతిభుక్స్ఫుటల చొప్పనమండుచు నేగుదెంచినన్.

గీ. అతఁడు మునుఁగూ ల్పినందుమేలైనవాని। జంబుమాలి నుదగ్ర శైజంబుమాలి
చనఁ బ్రహస్తుఁడు వినిశోకమునమునింగె। బిడ్డపడుటకుఁ గడుఁపునమ్ముపడఁగ.

వ. మఱియు. నంతటంబోవక తక్కరక్కసి రాచ ప్రగ్గడల కుమారులపయిం గవిసి పవనతనయుండు.

గీ. తాఁచియొక్కనిఁ జేరితో నైచియొకని। గుద్దియొక్కని నోఁచేతఁ గ్రుమ్మియొకని
నుఱిచియొక్కని మెడనొక్కివిఱిచియొకని। నాక్షణంబునఁ దెగటార్చె నాలుగురను.

క. అపుడు హతశేషులసురా। ధిపుఁజేరంబోయి దేవ దేవరసేనా
ధిపులం బ్రగ్గడకొడుకులఁ। గపివరుఁ డొకరుఁడనన్యైకముగాఁ గూల్చెన్.

క. అనవిని కపిమాత్రుఁడు గాఁ। డని యచ్చెరువందిపలికి యక్షయకుమారుం
గనుఁగొనిన నతండదె దన। కనుమతియిచ్చుటగఁదెలిసి యాయిత్తపడుచున్.

క. ఘీంకృతిమయమై హేషిత। సంకులమై యట్టహాస సంపూర్ణంబై
టంకారభయదమై సాలు। వంకల బలమనుసరింప వచ్చెకడంకన్.

ఉ. తాఁకినవీఁకఁజూచి భుజదర్పమెలర్ప మనోరథంబున
స్తాఁకలుమానని న్నాఱయు నక్షరథధ్వజ దండమంది యా
మ్మోఁకల నెత్తు న్నైనడు మూలుగులుం జెదరంగమోదెఁ బో
యాఁకలిదప్పిమాని కలహాశనమౌనినటింపనింపునన్.

శా. ఆలోఁ గేతనశూన్యమై హతసహాయ బైన తేరొక్కడుం
గాళీసమ్ముఖనిర్విశేషమగు నక్కయ్యంపునేలన్ వెసన్
ధూళీపాలికరేఁగఁ దోలుకొని చత్తుంజంపుడుం గాని యీ
గోలాంగూలముఁ బోవనీ ననుచు నత్యుండుద్ధతిన్వచ్చినన్.

వ. సమీరకుమారుండును దద్దివ్యబాణాసారంబు ఘోరంబై పైకొనినం గైకొనక కినుకం దూఱిపాఱి.

ఉ. ఉలుకకయుండఁ గొండ నడ నొండొక కొండనఁ గోడెనాగమున్
బులుఁగులతేఁడు దన్నికొనిపోవు తెఱం గిటులాడిచూపెఁగా
వలఘుననంగ జేరిపయిఁ బ్రాలి దశాననునందనుం బదం
బుల నిఱికించినాఁచికొని వోయెవిహాయస వీధికద్ధతిన్.

క. ఈరీతి నెగసి యొప్పటి। తోరణమున బ్రాలి చిఱుతబొడలం బొడలన్
వీరాచారధురంధరుఁ। డారక్కసు నలియనొక్కి యటఁబడవైచెన్.

క. ఆకతలీవలియావలి । రాకాసులవలనవిని సురద్వేషి యుసీ
నాకాది భీకరునకున్ । నాకా యూవినికి మేఘనాదాయనికిన్.

గీ. కొలువులోని వాఁడు గొబ్బునఁ బ్రణమిల్లి । లేచివచ్చి తండ్రిఁ జూచి యతఁడు
దేవవితతికట్టి తెత్తునే యగ్గబ్బి । క్రోఁతినని యనజ్ఞ గొనికడంగి.

క. ఖరకాసరపంచానన । తరత్సుసన్నద్ధములు రథంబులు పెక్కుల్
పరివేష్టించి భజింపఁగ । నరుదెంచె రథంబుమీఁద ననిలజుమీఁదన్.

వ. ప్లవంగపుంగవుండును దోరణంబుడిగ్గి యగ్గుంపు కంపింపంజొచ్చె యచ్చండ శర
పరంపరా నిర్మాణకర్మఠ కార్ముకంబుతోఁ దేరుదోలుకొని వచ్చు నద్దనుజాధినాథ
తనూజాతు నెదుర్కొని వెనకముందర దోఁచనీక భీకరాటోపంబున.

క. అనిఁబోదివినయరదంబులె । కొనిపైపఁగ నరసి తప్పుకొనుచ న్మదిలో
దనచేతనె తనబలముల్ । దునిమించుట క్రిందజిత్తు తుకతుకను కికెన్.

గీ. మఱియుఁ జలమున ననిలసంభవుఁడు గనలి । తత్సహాయశతాంగజాతంబు నెల్ల
విఱిచి నిలిచిన నిలనీక వెఱచియత్ని । యుగ్రబాణాగ్ని శిఖలకాహుతిగ నై చె.

వ. అప్పుడు మేఘనాదుండును తనమనంబున.

క. చూడఁగ పిగానిచరము । క్రీడాపరత త్రగగన కేతునితోడన్
జోడైయున్నాఁడితఁడే । జాడం జిక్కువఁడునని విచారించి వెసన్.

క. నియమంకృత బ్రహ్మాస్త్ర । ప్రయోగమునఁ గట్టివైవ బ్రహ్మాపాస్తి
క్రియఁ బావని విడివడియుం । డియులోనై చిక్కె నేమిటికొ దనుజునకున్.

గీ. వెండియును మేఘనాదుండు బండిమోకు । మెడకుఁ గాళ్లకుఁ దగిలించి ముడియఁగట్టి
ధీవిచక్షణు నశ్వీరుఁ దేరిమీఁదఁ । బెట్టికొనివచ్చి తనతండ్రిముంగలఁ బెట్టుటయును.

మ. కొడుకున్ మెచ్చి దశాననుండనిలజుం గోపంబుతోఁ జూచి యే
యడవిం ద్రిమ్మరుచుండు క్రోఁతివిర రారా యెవ్వరంపంగ ని
క్కడికిన్ వచ్చితి వేల వొచ్చితివి లంకారాజధానిన్ నిజం
బడుగంజూచెద నంతయుం దెలియనాయ్యం జెప్పరా నావుడున్.

వ. అప్పుడు శౌర్యాలవాలంబగు వాలంబునం బీటవెట్టుకొని నెట్టుకొనిన ధైర్యంబున
వసించి.

చ. అనిలజుఁడోరి రావణుఁడ యల్లన నేటికిబెట్టు చెప్పెదన్
విను రఘురాముదూత నరవిందహితాత్మజమంత్రి నే ప్రభం
జనతనుజాతుఁడన్ జనకజన్ వెదకం జనుదెంచి కాంచితిన్
ననుహనుమంతుఁడండ్రు భవనంబులు మాకిలనెల్ల కొనలున్,

క. పఱతెంచి వనము వెఱుకుట । కుఱుకుఱ రక్కసుల నొక్క కొందఱఁ గేలన్
విఱుచుట యిటు విక్కుట ని । న్నెఱుకపడం జూచుటకు సుమీ దనుజేశా.

ఉ. చూచితి నేకదా నిను విశుద్ధచరిత్రుఁడవో పులస్త్యుఁడే
లా చెడఁ ద్రోవ వట్టితివి యాయన వంశమునం జనించియున్
నీచలమున్ ఖరాసురుని నెత్తురు ద్రావిన తూపు నేనియుం
జూచితొ యంగు తల్లియని చూడుము విదేహనృపాలకన్యకన్.

ఉ. అప్పులపోతు పిచ్చయిన యట్టి గృహంబున నున్నవాఁడుఁ దాఁ
జెప్పఁగ దుర్విషాన్నము భుజించున తండును గాంచు పాట్లఁ కన్
దప్పునువ్వె నీకు నహితంబిటు లెవ్వగు చెప్పిరేమొకో
నిప్పాడి గట్టితే విడువ నేరవె యింతటనైన నావుడున్.

క. మండిపడి నీని తలగొ । ట్టుండటు గొనిపోయి నావుడున్ రావణుతో
నిండుదొర తదనుజుం డన । ఘుండు విభీషణుఁడు వలికెఁ గోపమడంగన్.

గీ. దేవ వినుము దూతఁ జంప విధింపలేరు । రాజులకు నీతిశాస్త్రంబు రాముఁ డంత
నితనిఁ గొని యేమి విడిపింపఁ డిప్పుడనినఁ । దోఁక గాలిచి వీనిఁ బోఁదోలుఁ డనియె.

వ. అప్పలుకసురవరుండు నుడువ దడవ బెడిదంబుగా నుడిగంపు రక్కసులు పెక్కండ్రు గూడి.

క. కడవల నూనెలఁ గోకలు । తడిపిరి కపివీరు దీర్ఘ తరవాలమునన్
గడకుం జుట్టిరి కొనఁదగఁ । బిడిచిరి ముట్టించి రనల భీషణశిఖలన్.

క. ఆవార్తలు విని జానకి । పావకు నీ ప్రాణసఖుని పట్టి సుమీ హా
మావాఁడు సుమీ వినుమా । నీవేఁడికి వేఱెకలవు నేతుల్నెలవుల్.

ఉ. అంజలి చేసి వేఁడెద మహాత్మ యనం దడ వాంజనేయుతోఁ
కంజలికప్పలాసపడఁగా నొనరించి శిఖల్ మధూళి మ
ద్వంజుల పుష్పమాలికల వంటివిగాయై తలిరాకుదండలై
రంజిలఁ జేసె వహ్ని యివి రామహిమంబులనన్ జగంబునన్.

గీ. అపుడు పవమాన నందను నంగములను । గట్టిగా మున్ను కట్టిన కట్లు విడిచి
వెంటఁ దోకొని దైతేయవీరభటులు । విచ్చుకత్తులతోఁ బదివేవు రెలమి.

మ. పురవీధుల్ గలయంగఁ ద్రిప్పి యిఁకఁ బోపొమ్మన్న నవ్వీరవా
నరసింహంబాకనవ్వునవ్వి చనె నేనాకిప్పుడా కాంతు యు
ప్పరిగల్ సెజ్జలు చప్పరాలు చవికల్ పైఁజూడ లేదెక్కి చె
చ్చెరమీ రెక్కడఁ జూపినాఁ డిపుడు నిశ్శేషంబుగాఁ జూచెదన్.

(సశేషము)

రామచంద్రవిజయము. (౫౯౮-వ పుట శేషము)

ఎనిమిదవ ప్రకరణము.

రామచంద్రుఁడు కోటిపల్లి వెళ్ళినప్రాట, గుణములయందు రాజమ్మకప్పగారుగా నుండఁదగిన యొక వంటప్రూటి పెద్దమ్మయింట భోజనముచేసెను ఏలాగయిన నొక చిన్న యుద్యోగమును సంపాదించుకొనవలెనని యతని కిష్టముగల్గియున్నదిగాని తనకుద్యోగము నిచ్చువారు నిప్పించువారునులేరు. కోటిపల్లి పరగణాకు శ్రీవిజయనగరపు మహారాజాగా రధికారులు గనుక వారా పరగణాకు వల్లూరి శంకరరావుగారిని ప్రధానోద్యోగస్థునిగా నేర్పఱచిరి. ఆయన సద్గుణసంపన్నుఁడును, ధర్మకార్యనిరతుఁడును, బహు జనోపకారియునై మిక్కిలి కీర్తిగాంచెను. విజయనగరరాజ్య విస్తారకులును ప్రస్తుతపు విజయనగరపుకోట గట్టించిన ధన్యులునగు శ్రీ విజయరామగజపతి మహారాజుగారి కాలమున దేశమును పరిపాలించుచుండిరి. శంకరరావుగారి యధికారముక్రింద నున్నప్పుడు కోటిపల్లి పరగణా మిక్కిలి యభివృద్ధినొందుచువచ్చెను. రామచంద్రుఁ డాశంకరరావుగారి దర్శనము చేయించుమని కచ్చేరిలోనున్న యుద్యోగస్థులలో గొందఱి నాశ్రయించి ప్రతిదినమును వారివీధి యరుగులమీఁద సర్వకాలములయందు గూర్చుండుచుండెనుగాని వారు మాటలతోనేగాని క్రియలతో నాతనిని సంతోషపెట్టరైరి. తుదకు ప్రాణమువిసికి రామచంద్రుఁడు తానే స్వయముగా శంకరరావుగారినిఁ జూడవలయునని యాలోచించి గుమ్మముదగ్గఱకువచ్చి లోపలికిఁ బోవుటకుఁ బ్రయత్నించెనుగాని గుమ్మముముందట వెండిబిళ్లలను వేసికొని పులితోలుధరించి పూర్ణాధికారమును జరుపుచున్న రాజభటులు లా నిరుపేద పిల్లవానిని లోనికిఁ బోనియ్యరైరి. రాజభటు డొకఁడు శంకరరావుగారు నిద్రించుచున్నారనియు, మఱియొకఁడు క్రొత్తమనుష్యుని రానిచ్చినపక్షమున పంతులవారు కోపింతురనియు, వేఱొకఁడు పంతులవారు వ్యవహారమునుఁ జూచుకొనుచున్నారనియు, చెప్పి యందఱు వారినభ్యంతరపెట్టిరి. ఒక భటుడు రూపాయి తనకిచ్చినచో రామచంద్రుని లోపలికి దీసికొని పోదుననియు, మఱొకఁడర్ధరూపాయినిచ్చినఁ దీసికొనిపోదుననియు వారందరు బేరములనాడ నారంభించిరి. లంచములనిచ్చి రామచంద్రుఁడు శంకరరావుగారి దర్శనము చేయుట కిష్టములేక గుమ్మముముందఱ నాల్గుదినములు పడియుండియు తుదకతఁడు పంతులవారి దర్శనము దొరకనందున విచారాక్రాంతుఁడైయుండెను. వంటప్రూటియింట నుంటచేత తాను దెచ్చిన పదునాల్గణాలును వ్యయమయ్యెను. రామచంద్రుఁడు కోటిపల్లిగ్రామముఁ బ్రవేశించిన యయిదవదినమున సాయంకాలమునందు, శంకరరావుగారు కుడిభుజముమీఁద నొల్లి రుమాలును, నెడమభుజముమీఁద నుప్పాడలో ఫుర

మాయించి నేయించి చలువచేసిన సన్నని జరియుత్తరీయమును వైచి చేతిలో వెండి పొన్నుగల యొక సన్నని సన్న పేపబెత్తమును బట్టుకొని, టక్కుటక్కుమని తొడుగుకున్న ముచ్చెలుధ్వనిచేయ రాజభటుడొకడు ముందుగానడచి యెదుటవచ్చుచున్న మార్గస్థుల నందఱి నొత్తిగించుచుండ, నెవరితోడనో మాటలాడుచు, గోదావరియొద్దనకు చల్లగాలినిమిత్తమువచ్చిరి. సమయమును నిరీక్షించి రామచంద్రుఁడు పంతులగారి వెంటనేవచ్చి యాయన తనవైపుతిరిగినపుడు నమస్కరించెను. శంకరరావుగారును తిరిగి నమస్కరించి. రామచంద్రుని వృత్తాంతమడుగ నతఁడామూలాగ్రముగా తన చరిత్రమును వినిపించెను. దానిని శంకరరావుగారొక చిత్రమైన కథవలె విని యాశ్చర్యపడి రూపురేఖావిలాసములనుబట్టి యాతఁడొక గొప్పయింటివాఁడనియు, హృదయమిచ్చి మాట్లాడుటచేత నతఁడు నిర్దోషియనియు, చూపులనుబట్టి చాకచక్యము గలవాఁడనియు తెలిసికొని తమ కచ్చేరియం దిరువదిరూపాయల పనియుండఁగా దాని నతనికిచ్చిరి. ముత్యాలకోవవలెనున్న యతని వ్రాతయు, పనియందుగల శ్రద్ధయు, పై యధికారులయందు గలిగిన విధేయతయును, శంకరరావుగారికి రామచంద్రునియందు దయగలిగించెను. తనపని నతివేగముగా ముగించుకొని రామచంద్రుఁడు కచేరిలోనున్న మందమతులయొక్కయు, సోమరిపోతులయొక్కయు, పనులుఁగూడ చేసిపెట్టసాగెను. శంకరరావుగారు తప్ప కచేరిలోనున్న యుద్యోగస్థులందఱును లంచగొండులయి ప్రజలను గ్రహములవలె పీక్కుదినుటచేత రామచంద్రుని కాకార్యము నయిష్టమగుటచే లంచముల గ్రహించువారిని మందలించుచు, బాధపడుచున్న బీదకాపులకు సహాయము చేయుచు, అతఁడు జనసమ్మతమైన పురుషుఁడయ్యెను. శంకరరావుగారికి తరువాత నుద్యోగస్థుఁడు వామరాజు పద్మనాభంగారు. శంకరరావుగారికి నెలకు రెండువందల యేబదిరూపాయిల జీతము. పద్మనాభముగారికి నెలకు నూటయేబదిరూపాయిల జీతమున్నను నతఁడు లంచగొండులకెల్ల నగ్రగణ్యుఁడై, తనకు కావలసి నన్నిలంచములను గ్రహించుచు, క్రిందియుద్యోగస్థులకిప్పించుచు, భార్యమెడలో నగలు దిగవేసి లక్ష్మితో నూఁగుచున్నందున, రామచంద్రుఁడు లంచములపేరయిన వినడుగనుక వారికందఱకుఁ బరమశత్రువై యుండెను. దేశముననున్న కాపులందఱును, తమయిండ్ల కర్మాదులఁ జేయించి యాచించు బ్రాహ్మణుల నెట్లో స్వల్పదానములచేత తృప్తిపఱచుచుండిరిగాని, తమయిండ్లకెన్నఁడునురాక మాటిమాటికి పాదపూజలు డెమ్మని పత్రికల నంపుచు తమ కుపవాసవ్రతము నేర్పుచు కచ్చేరిలోనున్న యీ బ్రాహ్మణోత్తముల కెంతో ధనమిచ్చి పూజించియు, వారి యనుగ్రహపాత్రులుగాక నేయుండిరి. ఈ కారణములచేత రామచంద్రుఁడు చిన్న యుద్యోగస్థుఁడయ్యు తనకంటె ననేకరెట్లెక్కువ

జీతముగల గొప్ప యుద్యోగస్థులకుగూడ ప్రక్కలో బల్లెమై, తనపేరుచెప్పిన మాత్రమున వారు భయపడునట్లు ప్రవర్తించుచుండెను. తక్కువవాఁడైనను సన్మార్గుఁడు, గొప్పవాఁడైన దుష్టునకు భయహేతువేగదా! రామచంద్రుఁ డాయుద్యోగములోఁ బ్రవేశించిన యాఱుమాసములకే శంకరరావుగారతనికి ముప్పదిరూపాయిలపనినిచ్చిరి. రామచంద్రుఁ డెప్పుడును దురదృష్టవంతుడేగనుక నింతలో మహారాజుగారు శంకరరావుగారిని నాలుగువందల రూపాయిల జీతముమీఁద విజయనగరమునకు రమ్మని యుత్తరువుచేసిరి. శంకరరావుగారు వెంటనే ప్రయాణమై, శ్రీ మహారాజుగారితో రామచంద్రుని సత్ప్రవర్తనాదులగూర్చి విన్నవింతుమనియు, త్వరలో నీతని నభివృద్ధిఁ జేత్తుమనియు, వాగ్దానముచేసివెళ్లిరి. ప్రాపకులు వెళ్లిపోవుచున్నందునను, మిగిలినవారు తనకు శత్రువులగుటను, రామచంద్రునకు శంకరరావుగారిపోక విచారముగానుండెను. లంచగొండుల కంకుశమువలెనున్న శంకరరావుగారు వెళ్లిపోయినందులకు సంతోషించుచున్న చిన్న యుద్యోగస్థుల యదృష్టముననో రామచంద్రుని దురదృష్టముననో శంకరరావుగారి యుద్యోగము పద్మనాభముగారి కయ్యెను. పద్మనాభముగారును కొత్త యధికారమున్ను వహించగానే, రామచంద్రునియందు క్రోధమునుఁ [illegible] యతను చక్కగా పనిచేయుచున్నను, సోమరియనియు, అవిధేయుఁడనియు, [illegible] డనియు, వ్రాసినదెల్ల తప్పనియు తిట్టుచు, మహారాజుగారి కీసంగతి తెలియఁజేతునని బెదరించుచు, జీతములో సగము గునహాలక్రిందనే తగ్గించుచు నానాబాధల బెట్టసాగెను. రామచంద్రుఁడును దైవముమీఁద భారమును వేసి ధర్మమే జయించునని శాంతించి యూరకుండెను.

అక్కడ నమలాపురములో రామచంద్రుఁ డెందులోనోదిగి ప్రాణహత్య చేసికొన్నాఁడని యందఱు ననుకొనిరి. కృష్ణవేణమ్మ తన కుమారుని నిమిత్తమే విచారించినట్లు విచారించెను. శరభరాజుగారును తన మూలమున నిష్కారణముగ బ్రాహ్మణహత్య తటస్థమయినదని విచారించి సోమావధానుల నడిగి కొన్ని జపములచేయించి దోషశాంతినిఁ జేసికొనుచుండెను రాజగోపాల మా రహస్యమెఱిఁగినవాఁడే గనుక తానుగూడ విచారించినట్లు నటించెనేగాని నిజముగా దుఃఖింపనులేదు. తల్లిదండ్రులకా వర్తమానము నెఱుఁగజేయనులేదు వెంకటరత్నము బ్రహ్మానందభరితుఁడై తనకింద్రాధిపత్యము వచ్చినట్లుండెను పార్వతికి వేరు సంబంధములు వచ్చెను. పార్వతి వివాహపుమాట జ్ఞాపకమైనప్పుడెల్ల శరభరాజుగారు రామచంద్రుని మరణమునకు తాను కారణుండనని విచారించుచుండెను. గ్రామములోని వారందఱు శరభరాజుగారితో నప్పుడప్పుడు రామచంద్రునివిషయమై మాటలాడుచు, నతను మహాసద్గుణుఁ

తనియు, వానిని వెళ్ళగొట్టినందున వారికి పాపము గలదనియునుఁ జెప్పుచు వచ్చి నందున శరభరాజుగారికి రామచంద్రుని వెడలగొట్టినందులకు కొంచెమాలోచించు చుండిరిగాని యాయన కనుమానము సంపూర్ణముగా నివారణము కాలేదు. ఒకనాఁడు శరభరాజుగారును, చాకలివాఁడును కలిసి రాత్రిజామైనతరువాత దొడ్డ వగవుత్యావ సరమైన పనిమీఁదఁ బోవుచుండ త్రోవలో నొక నూఱుగజముల దూరమున నొక వివాద వినఁబడెను. ఆరాత్రివేళ చీఁకటిలో కలహమాడుచున్నవా రెవరో తెలిసికొన వలెనని శరభరాజుగారు కొంచెమాగిరి. వివాదపడుచున్న యా మనుష్యు లిద్దఱును శరభరాజుగారినిగాని చాకలివానినిగాని చూడక తమ కదివరకు జరుగుచున్న కలహ మును మానరైరి శరభరాజుగారు వెళ్ళి యక్కడ నిలుచున్నతరువాత నాపురుషుల కిట్లు వాదముజరిగెను.

ప్రథముఁడు— అంతకోపము గలవాఁడవైనపక్షమున నాభాగము నాకు బార వేయరాదా? ఎంతన్యాయమో, అంత నాకు నిచ్చివేయి.

రెండవవాఁడు— నీకివ్వవలసినదేమో నేనిదివఱకే యిచ్చినాను. నాదగ్గఱ నిప్పుడేమిలేదు. నేనివ్వాడు వీధులోకి వెళ్లుటకులేదు. నాకాలు తెగవాచినది. అడుగు దీసి యడుగుపెట్టలేక నఱోలక్ష్మి కాయని నేనేడ్చుచున్నాను.

ప్రథ— అవసరములు తీరినవిగదా? ఏరుదాటి తెప్పతగలఁబెట్టినావు. కావల సినదంత నీచేతఁ జిక్కినదిగదా. నీవెన్నియాటలనైన నాడెదవు. నాజుట్టు నీచేతిలో నున్నదిగనుక నీవీలాగున జేసినావు.

రెండ— (కోపముతో) నీవు నాకుఁజేసిన సహాయములేమిటి? నేనుచేసిన ద్రోహములేమిటి? ఆవేళ వస్తువులన్నిగా వచ్చినసొమ్ములో పాతికరూపాయిలు పుచ్చుకొంటివి. అంతకంటె నీకెక్కువ యేలాగున రాఁగలదు.

ప్రథ— ఛీ. ద్రోహముయ్యి; అమ్మినవానికేబడి, నీకేబడి, నాకేబడి, యని గాదు మొదటవేర్పఱచుకొన్నది. తక్కిన పాతిక నాకివ్వనక్కరలేదూ? కష్టపడి యమ్మి నానాబాధలఱ పడ్డవాళ్ళము మేము. పయినుండి కజ్జ పెత్తనముచేసి యెక్కువ లాభ మునుఁ గొట్టేవాఁడవు నీవునా?

రెండవ— తెగనీల్గుతావేమి. పొట్టకూటికిఁ జేరినవెధవవు. నీకివ్వను. నీయబ్బతో చెప్పుకో. మెత్తమెత్తగా నూరుకొన్నందుకు వేషములు వేస్తావు. నీవేషములు నాదగ్గఱ తీసిపెట్టు.

ప్రథ— నీబెదరింపులు నాదగ్గఱకావు. బ్రహ్మచారి వెధవవు. నీవీలాగే గొంతుక కోస్తావని నేనప్పుడే యనుకొన్నాను. నీమాటలు నమ్మి నిష్కారణము నేను

రామచంద్రునితో విరోధము దెచ్చుకొని యేమియైనఁగని పిల్లవానిని నానాహింసలు పెట్టినాను. తమ్మంట్లు నీవే తీసికొన్నావు. నీవు నేను పోగయి వానికొంప త్రవ్వినాము. ఇంత దిక్కుమాలిన బుద్ధులున్నవిగనుకనే పాముకఱచినది.

రెండవ—నీవుమాత్ర మెన్నిపాములు గఱువకుండా దాటగలవు? ఇల్లెక్కగానె పండుగగాలేదు. నీవు నన్నాక్షేపించ నక్కఱలేదు. నాకంటె నీవు రెండాకు లెక్కువ జదివినావు. మంత్రిప్రగడవారి వంశమునఁ జెడబుట్టినావు. నీమూలమున శరభరాజు గారు తలయెత్తుకొని తిరగడము లేదు.

ప్రథ— నీయంత దుర్మార్గుఁడనుగాను లే. ఇంటు జూదమొకటిపెట్టి యందఱిని యింటికిఁబిలిచి కొంపలుతీయడము లేదు. కూచిమంచివారంతా యగ్రహారములు కట్టించి కీర్తిసంపాదించుచున్నారు. నీవు బ్రహ్మచారివై లోకము తగలబెట్టుచున్నావు. సిగ్గులేక నీవు మాట్లాడవలెనా?

రెండవ— బ్రహ్మచారినైనా నీవలె ముండనుంచుకొని దానిచేతికూడు తినుట లేదు. అబ్రాహ్మణముండాకొడకా, నోరుముయ్యి, సిగ్గులేదేమి

ప్రథ— నాముండజోలి నీకెందుకు. దానిసంగతి నీవెత్తకు. ఏమయిన నన్నను, రామచంద్రుని యుసురుకొట్టి చచ్చిపోతావు.

రెండవ— నేను తమ్మంట్లు తీసికొన్నాను. నీవు దొంగవస్తువు లమ్మించినావు.

ప్రథ—వాని మేనమామ చచ్చెనాఁడని దొంగవర్తమానము చెప్పించిన మహానుభావుడవు నీవేగాదా? నేనాలాటిపనులుచేయలేను.

రెండవ— ఛీ, వెధవ. చెప్పుదీసికొని చెంపలు పగులగొట్టుతాను.

ప్రథ— కొట్టకపోతే నీవు బ్రాహ్మణుఁడవుగావు. ఏదీ కొట్టు.

రెండవ— పాము గఱచినప్పటినుండి నాకాలువాచి కదలనీయడము లేదు. అందుచేత లేవలేనుగాని లేకపోతే నిన్నిపేళ చంపివేతునువెధవా.

ప్రథ— ఆపని నేనే చేస్తున్నానుచూడు. (అని కఱ్ఱ కొట్టెను.)

రెండవ— ఆ, ఆ. కొట్టుకొట్టు. (అని చేతులడ్డము పెట్టుకొనుచున్నాఁడు.) నీకాలాగు దొల్లుదోవ వచ్చినది. నీసంకటము కుదర్చగలనులే.

ఇట్లాపురుషులిద్దరు నొకరిరహస్యము లొకరు బయిటబెట్టుకొనుచు కలహపడు చుండఁగా శరభరాజుగారామాటలు విని యందులో నొకడు వెంకటరత్నమనియు, రెండవవాఁడు శోభనాచలమనియు కంఠధ్వనినిబట్టి యానవాలుపట్టి చాకలివానితో గూడ వారియెదుటకుఁబోయి నిలిచిరి. ఎదుటనిలిచిన శరభరాజుగారిని జూచి వెంకట రత్నమును శోభనాచలమును భయవిస్మయములతో కదలలేకపోయిరి. అప్పుడు శరభ

రాజుగారు వారితో నిట్లు మాట్లాడిరి.

శర — ఏమిరా వెంకటరత్నం! ఈ వివాదమేమిటి? నీకు శోభనాచలమెందుకు సొమ్మివ్వవలెను. నీకును శోభనాచలమునకును గల వ్యవహారమేమిటి?

వెంకట — (తలవంచి యూరకున్నాఁడు.)

శర — ఓరీ దుర్మార్గుఁడా! నీవే సూక్ష్మబుద్ధికముగలవాఁడవనియు నాకు ప్రతిష్ఠ తెత్తువనియు నేననుకొన్నాను. సత్పురుషుఁడైన రామచంద్రుని కూటిలో మన్ను పోసిన మహానుభావుడవు నీవేనా? మామంత్రి ప్రగడవారి వంశమున తప్పబుట్టినావురా! నీమాటలను నమ్మి నిష్కారణముగా రామచంద్రుని లేవఁగొట్టినాను అతనిమనస్సెంత క్షోభపడినదో! మేనమామ చచ్చినాఁడని దొంగవర్తమాన మతనికిఁజెప్పి వానిచే దొంగవస్తువులునమ్మించి యాసొమ్ము మీరు పంచుకొన్నారా? అవురా! ఎంతవాఁడవురా! ఛండాలుఁడా!

(శోభనాచలముతో) ఏమయ్యా; నీకు బుద్ధిలేదు. అభము శుభము నెఱుఁగని కుఱ్ఱవాని తమ్ముఁట్లు నపహరించుటకు నీకు చేతులేలాగున వచ్చినవయ్యా! పాముగఱచి బాధపడుచున్నావు. నీకిప్పటికయిన సిగ్గురాలేదూ? మీరిద్దఱు మేకతోలునుగప్పుకొన్న పెద్దపులులుగదా!

శోభ — (శరభరాజుగారి కాళ్ళమీఁదబడి) అయ్యా రామచంద్రుని సమస్త విధముల భంగపఱచినాను. ఈ వెంకటరత్నమును నేనునుఁ గలసి చేయరాని పాపము లన్నియుఁ జేసినాము. తమరు క్షమించినట్లయిన, నింకొక్క సంగతినిగూడ చెప్పెదను. తమ పిల్లవాని వస్తువులు —

శర — (ఆశ్చర్యముతో మాటకడ్డమువచ్చి) అవినీసి కుఱ్ఱవానినోట గుడ్డలుకుక్కిన వాళ్లు మీరే? అయ్యో! ఇక మిమ్ము బ్రతుకనీయఁగూడదు. మీరు లోకములను మ్రింగి వేయగలరు. ఎంతవాళ్ళయిన నవుదురామీరు! అన్నా వెంకటరత్నము! మాయింటనుండి మా కుఱ్ఱవానినే జంపఁదలచుకొన్నావా? ఛీ, నాయెదుటనుండి లేచిపో. నీమొగమును జూడఁగూడదు.

వెంక — (ఏడ్చుచు) అందులో నేనేమియెఱుఁగనండి. మీపాదములుసాక్షి.

శోభ — అయ్యా! మీ నరసింహముయొక్క వస్తువులు నేనును మఱియొక్కడును కలిసితీసినాము. వెంకటరత్నమందులో నేమియు నెఱుఁగడు నావంటి మహాపాతకుఁడెక్కడను లేడు. నేను రామచంద్రునికొట్టుటకు వెళ్లుచుండఁగా ముక్తేశ్వరపుత్రోవలో నన్ను పాముగఱచినది. నేను రోగముచేత తీసికొనుచున్నాను. నాకుబుద్ధివచ్చినది. ఇక నేబ్రతుకను. నన్ను క్షమించండి. నాకభయమిచ్చినదాక మీకాళ్లువదలను.

శర — ఓసీ వెంకటరత్నము. మాయింటనుండి లేచిపో. రామచంద్రుఁడు చచ్చిపోయినాఁడుగాదూ? నీమూలమున నాకు బ్రాహ్మణహత్యకూడ వచ్చినది.

వెంక — అతఁడు కోటిపల్లిలో నున్నాఁడట. చచ్చిపోలేదు.

శర — ఇక నాతో మీరు మాట్లాడవద్దు. పొండి.

అని శరభరాజుగారు ప్రయాణమును మానుకొని గ్రామమునకు తిరిగివచ్చి యింట నందఱితో నాసంగతినిఁ జెప్పఁగా వారందఱును నిజము నేటికిఁ దెలిసినదిగదాయని సంతోషించిరి. రాజగోపాలము పరవశత్వమునుఁ జెందెను. శరభరాజుగారు బ్రాహ్మణులను క్షోభపెట్టుట సంపన్నగృహస్థులకు క్షేమముగాదని యోచించి శోభనాచలమును వెంకటరత్నమును క్షమించిరిగాని తిన్నగా విచారింపకుండ రామచంద్రుని క్షోభపెట్టినందుకు పరిపరివిధముల నొచ్చుకొనుచు పశ్చాత్తాపమును జెందిరి. మఱునాఁ డుదయమున లేచి సోమావధానులను బిలిపించి, పార్వతిని రామచంద్రున కిచ్చి వివాహముచేతుమనియు, ముహూర్తమును బెట్టుమనియు, మంచిలగ్నమును బెట్టించి, రాజగోపాలమును, శరభరాజుగారును, సోమావధానులుఁగలసి రామచంద్రునితో నీసంగతినిఁ జెప్పుకొనుటకు మధ్యాహ్నము బయలుదేరి కోటిపల్లి వెళ్లిరి.

శంకరరావుగారు విజయనగరమునకుఁ బోవుటవలన నేబదిరూపాయిల పని కచ్చేరిలో నూరకయున్నందున నాపని రామచంద్రునకు నియ్యఁగూడదని పద్మనాభముగారు వ్రాసినను, శంకరరావుగారి సహాయముచేత నది రామచంద్రునకే యయ్యెను. అతనికాపనియైన నెలదినములకు కోటిపల్లి పరగణాయందు కొన్ని తొందరలు గలిగినందున, తన్నివారణార్థము మహారాజుగారు శంకరరావుగారి నక్కడికంపిరి. ఆయన వచ్చినతోడనే వ్యవహారములన్నియుఁ జక్కపడెను. ఆయన నాల్గుమాసము లక్కడ నుండిరి. క్రమక్రమముగా శంకరరావుగారికిని రామచంద్రునకును పరస్పరానురాగ మభివృద్ధిఁ జెందెను. శరభరాజుగారును రాజగోపాలమును సోమావధానులును వచ్చి రామచంద్రుని యిల్లు తెలిసికొని యతనియొదుటికి రాఁగా, వారినిఁ జూడగానే రామచంద్రుఁ డాశ్చర్యపడెను. తరువాత వారి నందఱను రామచంద్రుఁడు మర్యాదచేసెను. ఒకరి యోగక్షేమముల నొకరడిగిన వెనుక వారిట్లు మాట్లాడిరి.

శర — రామచంద్రుడూ. నీకు నేను మహాపకారమును జేసినాను. నీవెట్లు వాళ్ళమాయలో బడినావో నేనును నట్లేబడినాను. నన్ను నీవు క్షమించవలెను.

రామ — తమరంతమాట సెలవియ్యవద్దు. తమరు పొరపడినారు. తమరదివఱకు చేసిన యుపకారమును నేను మఱువను. ఇదియెల్ల మీచలవేగాదా?

శర — నేను మా పార్వతిని నీకిచ్చి వివాహముచేసెదను. వివాహపువేళకు సరిగా నెలయున్నది. ఉభయులకు గావలసిన సొమ్మంతయు నేనే వ్యయముచేసెదను. మీబంధువులనందఱి నీలోగా పిలిచి మా బంధువులకు శుభలేఖలు వ్రాసిపంపెదను. అప్పటికి నీవు సెలవుపుచ్చుకొని రావలెను. పాలకేగూడ నక్కడే కుదిర్చి యుంచుతాను. మేమింక ప్రయత్నములు చేసికొంటాము.

రామ — మా పినతండ్రిని మా మేనమామను బిలువవలసినది. అంతకంటె నాకు బంధువులు లేరు.

రాజ — రామచంద్రుడూ. శోభనాచలమును వెంకటరత్నమును తమలోతామె కలహమాడి యొకరి రహస్యముల నొకరు బయలుపెట్టుకొనిరి. అది నూ బాబయ్య విన్నాఁడు. నిజము నేటికిఁ దెలిసినది. వెంకటరత్నమును లేవగొట్టినారు.

రామ — దైవానుగ్రహమున్నది గనుక నిట్లయినది.

ఇట్లు వివాహము నిశ్చయించి యారాత్రి వారందఱు నక్కడనుండిరి. రామచంద్రుడు శరభరాజుగారిని శంకరరావుగారియొద్దకుఁ దీసికొనిపోయి దర్శనము చేయించి యీకాలపు విశ్వాసఘాతకులవలెగాక తా నుద్యోగము చేయుచున్నను పూర్వము శరభరాజుగారి యింట తానున్నట్లు చెప్పుకొనుట కభిమానము లేక, నాయన తనకుఁ జేసిన మహోపకారములనెల్ల నుగ్గడించి శరభరాజుగారి గుణములను తగునట్లు శ్లాఘించెను. వారందఱును మఱునాడు ప్రయాణమైపోయిరి. రామచంద్రుఁడు వివాహము నిమిత్త మొకమాసము సెలవిమ్మని యడిగెను. పద్మనాభముగారు వీలులేదని యుత్తరువుచేసిరి. ఈ వర్తమానము రామచంద్రుడు శంకరరావుగారితో చెప్పఁగా నాయన పద్మనాభముగారిని చీవాట్లుపెట్టి సెలవునిప్పించిరి. వివాహ మొకవారమున్నదనగా రామచంద్రుఁ డొకనాఁడు వీధియరుగుమీఁద గూర్చుండగా నతని పినతండ్రి జగన్నాథమువచ్చి కూర్చుని రామచంద్రునితో నిట్లుచెప్పెను. నాయనా విన్నావా జరిగినసంగతి? శరభరాజుగారు నీకు తన కుమార్తెనిత్తునని ముహూర్తముపెట్టించి మమ్ములనందఱిని పిలిచి తిరిగి నాలుగు దినములక్రిందట, వేరే క్రొత్తసంబంధము నిశ్చయించుకొన్నారట. మన సంబంధముకంటె గొప్పది తెచ్చుకొన్నారు. వెయ్యిరూపాయీలు వరదక్షిణకూడా యిచ్చినారట. గొప్పవారుగనుక వారికిచెల్లినది. మనమిలాటిపని చేసినపక్షమున సాటివాళ్లు తాటియాకులు కట్టుదురు. వారి నెవరు నోరెత్తి మాటలన లేకపోయినారు. గొప్పవాళ్ళందరికి వినాశకాలమిలాగే యుండును. చూడు వారుచేసిన నగుబాటుపని.

రామ — (విస్మయముతో) శరభరాజుగారాలాటిపని చేయుదురా?

జగ— చేయనేమి. ఆయన పైకాలాగనుపడునేగాని లోపలవిషము. నీవు నీచుడవట. ఆ శరభరాజుగారికి నీకియ్యవలెనని యున్నదిగాని నీచపు సంబంధమని బంధువులందఱు నాక్షేపించినారట. అందుచేత నీకు నేనొక సంబంధము కుదర్చినాను. నీకిష్టమున్నపక్షమున చేసికోవచ్చును.

రామ— నీవే పెద్దవాఁడవు. నీకిష్టమైనసంబంధము తీసికొనిరా.

జగ— కపిలేశ్వరపురములో మనవాళ్లున్నారు. వీరు శరభరాజుగారికన్న గొప్పవాళ్లు. సంవత్సరమునకు నాలుగువేలరూపాయీలు వారికి భూములమీఁద వచ్చును. పిల్ల మకరమువంటిది. పెమ్మరాజు ప్రసాదరాయుఁడుగారి కుమార్తె. ఆయన నీ మంచియోగ్యతనుచూచి నీకు పిల్లనివ్వవలెనని వారికున్నది. ఆయన మిక్కిలి మంచివారు. ఆయన వారము దినములలో నిక్కడికివచ్చి నిన్నుచూచి ముహూర్తము నిశ్చయించుకుందురు.

రామ— గొప్పవారిని నమ్మగూడదు. చెప్పెడుమాటయొకటి. చేసెడుదొకటి. జగన్నాథము యీ వర్తమానమునంతయు రామచంద్రునితోచెప్పి మరునాడు వెళ్లిపోయెను. శరభరాజుగారు వేఱుసంబంధము కుదుర్చుకొనుటచేత రామచంద్రుఁడు మునుపటి ముహూర్తమునకు నమలాపురము వెళ్లలేదు. జగన్నాథముగారు వెళ్లిన పది దినములకు నొకనాటిరాత్రి పండ్రెండుగురు బోయీల పాలకీనెక్కి యొక కాగడా వేయించుకొని మంచిబట్టలు ధరించుకొని పెమ్మరాజు ప్రసాదరాయుఁడుగారు వచ్చిరి. రామచంద్రు డాయనకెదురుగాబోయి తీసికొనివచ్చి మర్యాదచేసెను. ఆయనతోకూడ నొకబ్రాహ్మణుఁడు పసపు, కుంకుమ, పండ్లు చాకలవానిచేత తెప్పించి యచటఁబెట్టెను.

ప్రసా— అబ్బాయి. మీ పినతండ్రిగారువచ్చి నీతో మాటలాడినారా?

రామ— సంగతులన్నియు తెలిసినవి. ఆయన వచ్చినారు.

ప్రసా—వివాహ మిప్పటికారున్నొకదినములున్నది. సిద్ధముగానుండుము. మాపిల్ల చిన్నతనమందు జబ్బుపడినపుడు మేము వెంకటేశ్వర సాన్నిధ్యమందు వివాహము చేయుదుమని మ్రొక్కుకొన్నాము. అందుచేత వాడపల్లిలో నీకార్యము చేయదలఁచుకొన్నాను. ఒక్కనాటి పెండ్లియని సందేహించకు అనిచెప్పి బ్రాహ్మణుఁడు తెచ్చిన పసపును, కుంకుమయు, రామచంద్రుని కిప్పించెను. బోయలు సవారిఁదీసికొని వెళ్లిపోయిరి. బ్రాహ్మణుఁడును వారితోవెళ్లెను. ప్రసాదరాయుఁడుగా రక్కడ మరునాఁడుండిరి. ఆదినమున నాలుగుఘడియల ప్రొద్దెక్కినతరువాత రామచంద్రుఁడును ప్రసాదరాయుఁడుగారును మాటలాడుచుండఁగా రాజగోపాలమువచ్చి రామచంద్రునితో నీప్రకారము కఠినముగా మాట్లాడెను.

రాజ— ఏమోయి రామచంద్రుఁడు. పరువైన నియోగులయింట బుట్టినావు గదా! నీవీలాటిబుద్ధు లెక్కడ నేర్చుకున్నావు? నీకు మాసంబంధ మిష్టమున్నయెడల రావలెను. ఇష్టములేనిపక్షమున రామని స్పష్టముగా చెప్పవలెను. నీమాత్రపు పెండ్లికొడుకు మాకు కుదరకపోదు. మొదటవస్తానని చెప్పి ముహూర్తముపెట్టించి రాక మోసముచేయ దలఁచుకొన్నావా? నలుగురు బంధువులలో నగుబాటువచ్చి తలయెత్తుకొనలేక పోయినాము. ముహూర్తము దాటినతరువాత నీవు రావని మీ పినతండ్రిగారు చెప్పినారు. ఆమాట మొదట మాతో చెప్పకపోయినారా?

ఆమాటలు విని రామచంద్రుఁ డాశ్చర్యపడుచుండఁగా ప్రసాదరాయుడుగారు తొందరపడ నారంభించిరి. ఇంతలో శంకరరావుగారు గుమ్మము ముందటికివచ్చి "కామయ్యా, ఇక్కడేనా" యని యడిగెను. కామయ్య "ఇక్కడేనండి. అడుగో దిక్కుమాలిన ముండాకొడుకు. నాకొంపదీసినాఁడు." అని యరచెను.

శంక— కామయ్యా తొందరపడకు. సంగతినంతయు చెప్పు.

కామ— అయ్యా. ఆ కూర్చున్నవాఁడు నాకొమార్తె నెత్తుకొనిపోయి యీ రామచంద్రునికిచ్చి రహంగతనముగా వాడపల్లిలో పెండ్లిచేయ దలఁచుకొన్నాఁడు. ఈదుర్మార్గుఁడు దినమున కొక్క వేషము వేసికొని లోకమును మోసము చేయుచుండెను.

రాజ—అతని చెవులనున్న తమ్మంట్లు మాతమ్మునిచెవులనుండెడివని తోచుచున్నది.

శంక— ఓయీ ప్రసాదరాయుడా! నీసంగతినంతయు జెప్పు నిన్ను తక్కువ శిక్షతో పోనిత్తుము. లేనిపక్షమున నీపాట్లు నీవనుభవింపఁగలవు.

ప్రసా— అయ్యా నన్ను క్షమించవలెను. నేటికి నేను దొరికినాను మాది నిడదవోలు కాపురము. నాపేరు చామర్తి జనార్దనము.

రాజ— అయ్యా. ఇతనిపేరు యొక్క పొడియక్షరములున్న రుమాలు మాకు దొరికినది. దానిమీఁద 'చా॥ జ॥' యని యున్నది.

శంక— అతని వృత్తాంతమునంతయు చెప్పనిండు.

ప్రసా—నేను చిన్నతనమందె పిత్రార్జితమగు ద్రవ్యమంతయు, జూదమునందు వ్యయపెట్టి జోగినై యమలాపురము బ్రవేశించి కూచిమంచి శోభనాచలమునకు స్నేహితుఁడనై యనేక పాపములనుఁ జేసినాను. శోభనాచలముయొక్కయు, వెంకటరత్నముయొక్కయు ప్రోత్సాహముచేత కట్టా రామయ్యయను పేరుపెట్టుకొని; యీ రామచంద్రుని మేనమామ వచ్చినాఁడని దొంగవర్తమానమునుఁ జెప్పినాను. దేశిరాజు సూర్యనారాయణ యను పేరుపెట్టుకొని యుత్తడికంటెయు, గాజురాయివేసిన యుత్తడి యుంగరమును రామచంద్రునికిచ్చి బంగారపువస్తువులని యమ్మించినాను. శరభరాజు

గారి రెండవకుమారుని నగలన్నియు నేనును శోభనాచలమును తీసికొని పిల్లవానిసూట గుడ్డలు కుక్కినాము. తరువాత నాకును వారికిని వివాదమువచ్చినది. ఇప్పుడు రామచంద్రుని పినతండ్రి జగన్నాథము నాయొద్దకువచ్చి, రామచంద్రునకు శరభరాజుగారి సంబంధమువచ్చుట కోర్వజాలక యీపెండ్లి చెడగొట్టి బీదలపిల్లను చేయుమని నన్ను వేడుకొన్నాడు. కాఁబట్టి నేనీవిధముగా నీబ్రాహ్మణునికుమార్తెను దొంగలించుకొని రామచంద్రునకు పెండ్లిచేయ దలచుకున్నాను. నేఁటికి మీచేత జిక్కినాను.

శంక— నిన్ను వదలరాదు. ఏమోయి వీరాస్వామి. ఇతనిని బట్టుకుని సంకెళ్లు వేయండి.

అని సంకెళ్లువేయించి చామర్తి జనార్దనమును విజయనగరమంపించెను. అక్కడ మహారాజుగా రతనికి నాలుగుసంవత్సరములు చెరసాలలో నుండునట్లు శిక్షవిధించిరి.

అందఱు నాదిన మిండ్లకుఁబోయిరి. మఱునాఁడు శంకరరావుగారువచ్చి రామచంద్రునితో నిట్లనిరి. "అబ్బాయీ నీకు నా కుమార్తెనిచ్చి వివాహముచేయవలెనని యున్నది. నీకు చేసికొనుటకు నేమైన నభ్యంతరమున్నదా? మాపిల్లను జేసికొన్నయెడల నీవు మిగుల నభివృద్ధిఁ జెందగలవు సుమీ." యని చెప్పఁగా నా రామచంద్రుఁడు "తమరు నన్ను క్షమించవలెను. నే నిదివఱకే శరభరాజుగారి కుమార్తెను జేసికొనుటకు నిశ్చయించుకొన్నాను. మధ్య నీ జనార్దనమువచ్చి యంతరాయమునుఁ గల్పించినాడుగాని యీపాటికి వివాహమయియుండును. కాని మన నియోగులలో నెల్ల మంత్రిప్రగడవారు మిక్కిలి గొప్పవారు. శరభరాజుగారికి సంవత్సరమునకు మూఁడువేలరూపాయీలు వచ్చును. ఆయన జ్యేష్ఠకుమారుఁడు రాజగోపాలు మిప్పుడు మాయింటనున్నాఁడు. అతనికి మీకుమార్తెనిచ్చి వివాహముచేయవలసినది అన్ని విధముల నాకంటె గొప్ప సంబంధము" అనిచెప్పఁగా శంకరరావుగారు "నీవు వారిపిల్లను చేసికోవలసినది మాట తప్పఁగూడదు. నీపెండ్లి యైనతరువాత చూచుకొందము. నీవు [illegible]ము" అనిచెప్పిరి. రామచంద్రుఁడు శరభరాజుగారిసంబంధముకంటె శంకరరావుగారిసంబంధమెక్కువదనియు, దానివలన తన కనేకలాభము లున్నవనియు నెఱిగి, మాటముందు గానిచ్చినందునను, చిన్నతనమునందు శరభరాజుగారి యింటనున్న విశ్వాసముచేతను, శంకరరావుగారి సంబంధమును నిరాకరించి, శరభరాజుగారి కుమార్తెనే చేసికొనుటకు నిశ్చయించి యమలాపురమునకు రాజగోపాలముతోఁగూడ బోయెను. త్రోవలో వారిట్లుమాట్లాడిరి.

రామ— నేను పెండ్లికిరానని మీతో నెవరు చెప్పినారు. ముహూర్తమునాఁడు మీ రేమనుకున్నారు?

రాజ— ముహూర్తమునాఁడు నీవింకవత్తువని కనిపెట్టుకొని కూర్చున్నాము.

ఎంతసేపటికిని నీవు రాకపోగా నెలవుదొరక లేదనుకొన్నాము. ఆ మఱునాఁడు మీ పినతండ్రివచ్చి "మావాడు మీ సంబంధమును జేసికొనడట. ఆయన కింతకంటె నెక్కువవారెవరోవచ్చినారు. మీయిష్టమువచ్చినట్లు మీరు చేసికొనండి" యనిచెప్పెను.

ఆమాటల విని రామచంద్రుఁ డాశ్చర్యపడి తన పినతండ్రియొక్క యోగ్యతలేమికి సిగ్గుపడుచు, తనతో నతఁడు చెప్పినమాటలును, ప్రసాదరాయుడుగారి సంబంధమును చెప్పి రాజగోపాలమును కడుపు బద్దలగునట్లు నవ్వించుచు నమలాపురము చేరి శరభ రాజుగారు మొదలగువారికిఁ గూడ నీవృత్తాంతమును తెలియఁజేసెను.

శరభరాజుగా రిదివఱకే వివాహప్రయత్నములనుఁ జేసినందున వైశాఖ శుద్ధ నవమినాడు రామచంద్రుఁడు పార్వతిని బెండ్లియాడెను. రామచంద్రుని మేనమామయు నాతని కుటుంబమును తప్ప మఱియే బంధువులును పెండ్లికొడుకువైపున రాలేదు. పెండ్లివారికి విశ్వనాథశాస్త్రుల్లవారియింట విడిది నేర్పఱచిరి. ఉభయులకును గావలసిన ద్రవ్యమంతయు నా శరభరాజుగారే వ్యయముచేసి పెండ్లి సమస్త వైభవములతోడను జేసిరి. శ్రావ్యకరమైన తూర్యారావములతోడను, ముత్తయిదువుల పాటలతోడను, పచ్చలపందిళ్ళతోడను, విప్రాశీర్వాదిధ్వానములతోడను వివాహము మనోహరముగా నుండెను. శరభరాజుగారు తక్కువసంబంధమును తెచ్చుకొన్నారని వారి బంధువు లందఱును రాలేదు. అమలాపురమునందె విద్యార్థిగానుండి, యచ్చటనె యపనిందల పాలయి, మరల నాగ్రామమునందె కడుమర్యాదగా వివాహమాడుచున్న రామచంద్రుని జూచి యందఱును సంతోషించిరి. అయిదు దినములును వివాహమైనతరువాత పదునాఱుదినముల పండుగయగువఱకు నమలాపురమునందేయుంచి పిమ్మట కోటిపల్లి వెళ్లెను. వివాహమైన రెండుమాసములలోనె శంకరరావుగారు తమ కుమార్తెను శరభ రాజుగారి జ్యేష్ఠకుమారుఁడగు రాజగోపాలమునకిచ్చి పెండ్లిచేసిరి. ఇట్లు శరభరాజు గారును శంకరరావుగారును వియ్యంకులగుటచేత రామచంద్రునియందు శంకరరావు గారు మునుపటికంటె నెక్కువదయగానుండిరి. తరువాత రాజగోపాలమునకు శంకర రావుగారు విజయనగరమునం దుద్యోగమునిప్పించి యతని నచ్చటికిఁ దీసికొనపోయిరి. వివాహమైన యెనిమిదిమాసములకే పార్వతి వ్యక్తురాలయినందున మరి నాలుగుమాస ములకు శరభరాజుగారు పార్వతికి తగినసారెబెట్టి కాపురమునకుఁ బంపిరి. పార్వతియు రామచంద్రుఁడును కోటిపల్లిలో కాపురముచేయుచుండిరి.

సమాప్తము.

656 చిలకమర్తి-లక్ష్మీనరసింహము.

వివేకవిజయము. (౬౨౮-పుట శేషము.)

'లోకమంతయు నేనే సంస్కరణము జేయువానివలె మీయందఱముందర నన్నమాటలను దలఁచుకొన్నప్పుడు మీ మొగములు జూడ మనసొప్పకున్నది. అయినను మాణిక్యాంబకు నావలననే కష్టమును విచారమును గలుగకుండ నీవామెకు వివాహము చేసినందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. మీతో బయిరంగముగా సన్నపానాదులలోఁ గలియలేకున్నను నాజీవితకాలములో వితంతు వివాహములకు నాచేతనైన సహాయము జేయుచున్నాను'

ఉత్తరము నిజముగా నాతఁడు వ్రాసినదే? అక్షరముల పోలికఁ జూడనట్లే కనఁబడుచున్నది! సందేహమెందుకు? రామారావు తంతివార్తగూడ నట్లే చెప్పుచున్నది. చంద్రశేఖరశాస్త్రి వివాహము శేషగిరిరావుగారి వివాహము. శేషగిరిరావుగారి సమక్షమందే పరిష్కృతమయినదఁట! మాణిక్యాంబ మఱియొకనిని వివాహముచేసికొన్నదని యొక కింవదంతికూడ బెజవాడలో పుట్టినదఁట!

చంద్రశేఖరశాస్త్రిగారికి మోసమువచ్చి మెడలు విఱిచి యాయన బుద్ధిమరలిచినారు గాఁబోలు! కన్నపంచలకు చెడి కన్నవారితో ఘర్షణపడెనట! అన్నచదువు చెడెనట! జననింద కభిముఖురాలనగుట! తుదకీగతిపట్టుట! పడవ మునిఁగినప్పుడేల బ్రతికితిని! మఱిఁదిగారి సంకల్పమేల కొనసాగకపోవలెను! అన్నయ్యా! రామారావుగారి కొక తంతివార్తపంపుదూ. ఆయన నాకలస్థితి చెప్పినయెడల శాస్త్రిగారి బుద్ధి మరలి యిటు తిరుగవచ్చునేమో? దుఃఖార్తులకు సాధ్యాసాధ్య విచారముండదు గాఁబోలు! చంద్రశేఖరునితో నెవ్వరును మాట్లాడుటకే వీలులేదని కృష్ణమూర్తి వ్రాసినది మరిచిపోయినది గాఁబోలు!

పూర్వావస్థలనుండి వేరుచేయఁబడి భావిసుఖమందలి నిరాశవాడమి, మృత్యువు నవరావతారములవలె భీకరములైన యాపదలు మనస్సును బీడించుచున్నప్పుడు. పూర్వజన్మనాటకమంతయు నప్పుడు నూతనముగా మనోవీథియందు నడచుచున్నట్లు దోఁచునుగదా! తల్లిదండ్రుల దారిద్ర్య పిశాచము నదరింపులను ధిక్కరించి వారికి ముద్దు ముచ్చటలుగొలిపి, తుల్యవయస్కులగు చెలికత్తెలతో బొమ్మరిండ్లకడ గుజ్జెన గూళ్లగుడిచి, యకళంకానందముతోఁ గడిపిన లేఁబ్రాయపు దినములును, — ఆమె భావిదుఃఖదేవతారూపమున పరిణమించి హేయమైన తన వృద్ధవిగ్రహముతో నవతరించి భర్తృనామము నొందిన యా పిశాచమును ముందిడుకొని, ఉద్ధరణమునకు సిద్ధముగా నున్న వహ్నిపర్వతము పయి గుప్పిగంతులు వైచినట్లు, పల్లకిలో నూరేగి బంధుమిత్రులతో పప్పులు పాశములను గుడిచి గడిపిన ప్రథమవివాహదినములును,— ఆపిశాచముయొక్క విలాసములను సూచించుటకో యనునట్లు, నాటకారంభమున చిందులుదొక్కు విదూష

కునివలె, భర్తతోడి సంసార సుఖములను దలఁచుకొని, లోలోన దుముకులాడు చున్న మనస్సుతో హేలాగతిని గడచిన ప్రథమ రజస్వలాదినములును,— రజోదర్శన మయిన నాలుగవ దినముననే యీ పిశాచము తన్నావహించి పీల్చి పిప్పిజేసి తన విలాసములను జదివిజూపిన వైధవ్య దినములును,— చంద్రశేఖరు ననుగ్రహమువల్ల నా పిశాచమునొక్క క్రూరగ్రహణమునుండి విడివడి రాఁగల సుఖములకొఱకు కంగ లార్చుచు గడపిన యీ పదిదినములును,— కటా! ఆమె మనస్సున కొక్కసారిగా స్మరణకువచ్చి యామెనెట్లు నిర్జీవప్రతిమను జేసివేసినవి! దుఃఖములమీఁది దుఃఖము! తనకలస్థితి దెలిసి తండ్రి కేశఖండనమున కిఁకేమి ప్రయత్నములు చేయనున్నాఁడో! తండ్రియు సోమసుందరమును వచ్చి చెఱియొకచేయిబట్టుకొని వపనకర్మ జరిగించిన యెడల, అప్పుడు చేయునదేమిటి? ఈభయమువలన నిదురయైన పట్టక ఆరాత్రి రెండు యామములు దాటిపోయెను నాలుగవయామ మారంభమగునప్పటి కామెమనస్సున కళవళ మెక్కువయ్యెను. ఇట్లుండఁగానే యాయాస మెక్కువగుటవలన కొంచెము నిదురపట్టినట్లామె కనుమోడ్చెను ఆ నిదురయైనను మనఃక్లేశమును వృద్ధిజేయు కలలతో మిశ్రితమయిన స్వప్నావస్థవంటిదే కాని గాఢనిదుర గాదు. ఒకగంటయైనతరువాత దేహ మంతయు వడఁక మొదలుపెట్టెను, చెమటలు గ్రమ్మెను. మఱికొంతసేపటికి వడఁకు హెచ్చి తన్నెవ్వరో గొంతుపట్టి పిసికివేయుచున్నట్లు కేకవేసెను. చేరువనున్న దక్షిణా మూర్తి యులికిపడి లేచివచ్చి చెమటదుడిచి,

'అమ్మాయీ! ఏమి యీలాగు కేకవేసెదవు? భయములేదు. నేనిక్కడనే యున్నాన'ని యూరట జెందించెను.

కొన్ని నిమిషముల కామె తెప్పిరిలెను. 'అన్నయ్యా! నాన్న నాకొఱకువచ్చి నన్ను నిర్బంధించి మంగలివానిని దీసికొనివచ్చినట్లొక పాడుకల వచ్చినది.'

'నాన్న రాలేదు. భయపడకు. ఆయన నెన్నఁడు నట్లు జేయనియ్యను. నిద్రపో.'

ఇరువదవ ప్రకరణము.

ఉదయమువచ్చెను. రాత్రి యీమెను బాధించిన భయములును కష్టస్మృతియు తమ భీకరాకారమును విడిచి నిజస్వరూపములతోఁ గన్పట్టుచుండెను. నిద్రారాహి త్యముచేతను, కలలచేతను శ్రమజెందియున్న యామె మనస్సయోమయమువలెనుండి, అధైర్యముచే క్రుంగిపోయెను ముఖము కడిగికొనునప్పుడు జలస్పర్శవలన ముఖమందలి యుష్ణము కొంత యుపశమించుటవలన, రాఁగల దుఃఖములను దలఁచుకొనుటకు

మనస్సునకు శక్తివచ్చెను. కుటుంబమునకు జీవనోపాధిని నిలఁబెట్టుకొనుట కామెకు వచనకర్మ జరుగుట యవశ్యముగనుక, తండ్రివచ్చి యెప్పుడో మరలఁ దీసికొనిపోవుట కవకాశమున్నది. ఆమె మఱొకనిని వివాహము జేసికొన్నదని విన్నప్పు డాయన యెందుకు రాఁగలఁడు? ఆమె బ్రతికియున్నదని వారెట్లు నిశ్చయించుకొన్నారు? సుందర మేలూరువచ్చి తెలిసికొన్నాఁడేమో! లేని వివాహమునుగూర్చి యా నీలివార్త యెట్లు పుట్టినది? లేని దిదొకటిపుట్టించి, ఉత్తరము నొకదానిని శాస్త్రి దస్తూరితోఁ బుట్టించి, వ్యాఘ్రావధానులుగా రేమిగారడీ జేయుచున్నారో! శాస్త్రిగారితో బెజవాడలో జరిగిన రహస్య సంభాషణమందాయన గనఁబఱిచిన సంస్కారణదీక్షయు, పట్టుదలయు, ఆమెపయిజూపిన యవ్యాజానురాగమును ఈ యూహనే సమర్థించుచున్నవి వ్యాఘ్రావధానులుగారు పరమలౌకికులు. వయిగా రామారావుగారు తంతివార్తలోఁ బేర్కొన్న శేషగిరిరావుగారు తప్పుస్సృష్టికి పేరుపడినవారు. లేదు. లేదు. ఉత్తరము కృత్రిమము

'అన్నయ్యా! ఈలాగురా. మాట. నిన్నటియుత్తర మబద్ధమేమో!'

'అమ్మాయ్యా! నీవివాహమునుగూర్చి నీలివార్త యతనిమనస్సును దిప్పుటకు వన్నినదేకాని, ఉత్తరము దస్తూరినిబట్టి ఆతని దేలాగు కనఁబడుచున్నది.'

(లేచి లోనికిఁబోవుచు) 'చూడు. వీథిలో నీపేరుచెప్పి యెవరో మనబస అడుగుచున్నారు.'

దక్షిణామూర్తివెళ్లి జగన్నాథశాస్త్రిగారిని లోనికిఁదీసికొనివచ్చి కుశలప్రశ్నలైన తరువాత, చంద్రశేఖరునికి బందరులో వివాహము జరిగినదని విని నమ్ముటకు సంశయించుచుండఁగా,

'నామాటల్లో నమ్మకంలేకపోతే మీ నాన్నమాటేనా నమ్ముతావా?' అని కోపగించుకొనిపోయి జగన్నాథశాస్త్రి పేరిచయనులతో,

'వాళ్లు మనవల్లో బడతారోయి! ఎన్నివట్లెట్టుకున్నా నమ్మందే! వట్టెట్టుకునీ వాళ్లమూటెప్పుడూ నమ్మగూడదంటోకూడా అనడం మొదలెడితే!'

'సరే తగలేశావు వ్యవహారమంతాను. శుద్ధవైదీకంచేశావు'

'వాళ్ల నీలామోసంచేసి గెలవలేమోయి! వాళ్ళ కాళ్ళట్టుకు బ్రతిమాలితే యేమన్నా కార్యముంటుందేమో?'

స్వప్రయోజనపరత్వముచేత బ్రతిమాలినప్పుడుమాత్రము కార్యముండునా?

'అమ్మాయీ! నానోటిదగ్గిరకూడెందుకు పడగొడతావు? కన్నతండ్రిమీఁద నీకెంత దయలేదేమే?'

'నన్నీగతికితెచ్చి సుఖపడఁ గోరినందుకు నీపయి జాలియేగాని నీమీఁద ప్రేమ లేకేమి? నాన్నా!'

'నేనేమో నీకీగతి తెచ్చాననంటావేమిటి? మహారాజంటి మగణ్ని చేస్తే నీపూర్వ జన్మప్రారబ్ధం కొద్దీ అతడుపోతే నే జేసిందేముంది?'

'నాన్నా! మీరు మాన్యముచూచి, అమ్మాయి సుఖము అయిదవతనము ఆలోచించకుండ, కాటికి కాళ్లుచాచుకొన్న ముసలిముండాకొడుకునకు బుద్ధిపూర్వకముగా పెండ్లిచేసి, దాని పూర్వజన్మము తలపెట్టుదురెందుకు?'

'నీకూడా పుట్టిందిరా యీపొయ్యకాలపుబుద్ధి!'

'నాబుద్ధి యేలాటిదయితేనేమిగాని, మీకే అమ్మాయి సుఖపడవలెనని యున్న యెడల, కాటిలో కాళ్లుపెట్టుకొని యున్నవానికి బదులుగా లేఁతవయస్సులో నున్నవానిని విచారించనక్కరలేదూ భర్తకాయువు చెల్లినవెనుక దానికయిదువతన మెట్లు నిలువఁగలదు?'

'మీకు తెలియని చిన్నతనాలురా,' అని జగన్నాథశాస్త్రిగారందుకొనెను, 'చిన్న వయస్సులో వున్నవాళ్లుమాత్రం చావడం లేదట్రా! కట్టుకున్నదానివ్రాత బాగుండాలింతకూను'

'కట్టుకొన్నదాని వ్రాతయులేదు యేమియులేదు చాలారిష్టములుదాటనిపిల్లలకుఁ జేసినను, భార్యపోయి యౌవనమందుండి నూఁడలమరిగి సంకటములు తగిలించుకొన్నవారికిఁ జేసినను, ముసలి వృద్ధులకుఁ జేసినను, ఆఁడుపిల్లలు ముండమోయుదురుగాని నొసటివ్రాతల వల్లగాదు ఒకానొకప్పుడీ మూఁడు తరగతులలోఁ జేరనివారికిఁ జేసినను, చావుకు పూర్వజన్మ ప్రారబ్ధమునకు బోనక్కరలేకుండ ననేకకారణములుండునుగనుక. నూటికొక్కరికి వైధవ్యము వచ్చినను రావచ్చును'

'వీళ్ళంతా బాలనాయకం బహునాయకమూనూాయి! మనమాటలూ పూర్వుల సిద్ధాంతాలూ పనికొస్తాయీ! చేటుకాలంవచ్చింది'

'చయనులూ! కోపపడకు వాళ్లకన్నా యుక్తులచేతే సమాధానం చెప్పాలి. అయితే అబ్బాయీ! పూర్వప్రారబ్ధమేలేక, కేవలం మన ప్రయత్నాలతోనే కార్యాలయేటట్టయితే, చంద్రశేఖరంగాడు మిమ్మల్నెందుకీలా దగాచేశాఁడు?'

దక్షిణామూర్తి ప్రత్యుత్తరకొఱకాలోచించుచు నూరకుండెను మాణిక్యాంబకు చంద్రశేఖరునిగూర్చి యాతఁడు నిందాస్వరముతోఁ జుల్కనగాఁబలుకుటకు మనస్సు చివుక్కురుమనెను. మనము ప్రేమ నిల్పినవానిమీఁద పరులు నిందమోపినప్పుడు సహించజాలముగదా! కోపమువచ్చినప్పుడొడలుదెలియక బిడ్డను గొడ్డును బాదినట్లు

రక్షించు తల్లినైన కోమారునిపయి నితరులు చేయవేయుచుండఁ జూడనోపదుగదా! తోడనె కోపముతో, మాణిక్యాంబ,

'ఆయన యేదగాలు నెఱుఁగరు అట్టి సత్పురుషు లిట్టి చెడుత్రోవలు దొక్కఁ జాలరు ఇవియన్నియువ్యాఘ్రావధానులుమామగారు,నాన్న మీరుపన్నిన కుతంత్రములే.'

పేరిచయనులు తెల్లఁబోయెను.

'వీళ్లు పెడరెక్కలు పిల్లలోయి! అమ్మా బాబూఅంటే వినేటట్టులేదు'

'వాళ్లిష్టమొచ్చినట్టు పోనిస్తానేం దీన్ని లాక్కుపోకుండానే యిక్కడనుండి కదుల్తానూటి?'

'మీరు కదలకపోయినయెడల, పోలీసువారిచేత కదలిపించెదను. కన్నకూఁతురు మీఁద నింతజాలిలేని తండ్రిని మిమ్మునేచూచినానుగాని యెక్కడనులేరు మీరింత దూరము వచ్చినతరువాత నిక నా సుతధర్మము జూడఁగూడదు. ఏదీ! మాణిక్యను మీఁద చెయివెయ్యండి చూచెదను,' అని దక్షిణామూర్తి జేవురుముద్దవలె నెఱ్ఱనయిన మొగముతో డీకొనెను

'ఇంటిగుట్టు లంకకుచేటు! మాకొంపకు వీడో విభీషణాయగాడు పోగయి నాఁడు పోదాం రావోయి! వాళ్లకర్మం వాళ్లకవుతుంది'

మాణిక్యాంబకుఁ దండ్రివలని భయము దొలఁగినందున హృదయభారము చుల్కనయ్యెను చయనులుగారు తెల్లఁబోవుటనుబట్టి చంద్రశేఖరుని వివాహము జరుగలేదని స్పష్టమయ్యెను. ఆరాత్రి యామెకు సుఖనిదురపట్టెను. కాని యీసుఖముదయము కాఁగనె నూత్న భయములకు చోటుచేసెను కృష్ణమూర్తిని వెంటఁబెట్టుకొని మీనాక్షి వచ్చెను! పురుషులు కార్యమగునని తోఁచినంతసేపు పోరాడుదురు &c. స్త్రీలలో సాధారణముగ నట్టి వివేకముండదు. కార్యమున్నను లేకున్నను, ఒకరేమనుకొందురో యను వెఱపుగాని లజ్జగాని యాలోచించక, పట్టినపట్టు వీడక కోలాహలము చేయుదురు! నాన్నగారమాయకులుగనుక సులభముగా వదలిపెట్టిరి ఇప్పుడు మీనాక్షి యేమి దలఁచుకొనివచ్చెనదో!

కష్టము లెదురుచూడఁబడినప్పుడు వచ్చు విచారమును భయమును వానికభిముఖముగా నిలిచినప్పుడు వచ్చినవానికంటె బహుతరము లధికముగా నుండునుగదా! ఒకకష్టము జయించినవెనుక నంతకంటె కష్టతరమైనదానిని జయించవలసివచ్చినను, ధైర్యముపుట్టి ముందుకాలుసాగుటయు సహజమేగదా! ప్రయాణకష్టముల నున్నవాని కంటె మున్నడిగా నెంచుకొని కాలు గదుపుటకు సంశయించువానికే సాహసముండదు గాని, ఒకమైలు పయనము సాగించినవానికి రెండవమైలు జేరుకొనుట కెంతపట్టును?

ఇంతకును తెలియకఁగాని మీనాక్షినుండి మాణిక్యాంబకు భయపడవలసినదేమున్నది? ఉన్నను లేకున్నను, అక్కను జూచినప్పుడు మొదట కొంచెము దిగులుపుట్టెనుగాని, పర్యాలోచనచే నామె ధైర్యముతోనే అక్కతో మాటాడనారంభించి, మీనాక్షి రాకకు కారణము దెలిసినవెనుక, సంతోషముతో సోదరులు ముచ్చటించుకొనిరి.

'మీకిట్లువచ్చుట కెట్లు వీలుచిక్కినది?'

'అన్నయ్య పిల్లకి జబ్బుగానుందని మంగళగిరి వెళ్లినాఁడు నాన్న యిలా యిక్కడికొచ్చాడు. ఇకవీలుకేమి?'

'బావగారూ! చంద్రశేఖరశాస్త్రిని జూచినారా వచ్చునప్పుడు?'

'లేదు మొదటిరోజున నేనాతనితో మాట్లాడుతూంటే మాణిక్యము పేరు నానోటంట విని అనుమానపడి వ్యాఘ్రావధానులుగారు తర్వాత నన్ను చూడనిచ్చినారే గారు. మాణిక్యానికి పెళ్ళయిందనికూడా వకవదంతి పుట్టించారు. రామారావునడిగి నిజంతెలుసుకొని అతడొచ్చిననాడే బయల్దేరాము.'

'చంద్రశేఖరశాస్త్రి పంద్రెండేండ్లపిల్లను వివాహము చేసికోఁబోవుచున్నానని ఆతఁడు వ్రాసినట్లొక యుత్తరముబంపి నిన్న నాన్న జగన్నాథశాస్త్రులుగారు పెళ్లయినదనుచు నొక యంత్రము కల్పించుకు వచ్చినారు.'

'దీనికంతకూ శేషగిరిరావుగారు కారకులనుకుంటాను నేనొకనాఁడు వారింటి దగ్గిరకెళ్లినప్పుడు ఆయన యెంతచెప్పినా మనశాస్త్రుర్లు వినలేదని యెవరితోనో చెపుతూండగా విన్నాను'

ఇరువదియొకటవ ప్రకరణము.

చంద్రశేఖరశాస్త్రి యేలూరులో మాణిక్యాంబనుండి విడిపోయినతరువాత, ఆమె నిజసమాచార మాతనికిఁ దెలియలేదు. ఉదయమగుట, సాయంకాలముపడుట, భోజనముచేయుట, తండ్రి యాగ్రహవచనములకు గినుక వహించుట, తల్లి శోకమునకు విచారించుట, పునర్వివాహ నిరాసకముగా వచ్చు వాదములకు ప్రత్యుక్తులు జెప్పుట,— వీనితో వారమాదినములు గడిచిపోయెను యుక్తులకు లొంగలేదు. బహిష్కారమన్న భయములేదు జననిందయన్న మొదలేలేదు వితంతువును వివాహము చేసికొన నిశ్చయమేర్పఱుచుకొన్నప్పు డివియన్నియు నెదురుచూడఁబడినవే. తండ్రి యాగ్రహముకూడ ముందనుకోఁబడినదే కాని యిట్టి కఠిన నిర్బంధముమాత్ర మదృష్టపూర్వము. అయినను యుక్తవిచారణమీఁద కృతనిశ్చయుఁడై భగవద్భక్తిగలవాని నిట్టి నిర్బంధను లడ్డుపెట్టఁ

గలవా? నిజమైన కార్యదీక్షగలవానికి ప్రతిబంధకములు గణనకువచ్చునా? అట్టివాని కొక్క పురుషవ్యాఘ్రము పెట్టు నిర్బంధము లెక్కలోనిదా? వివేకపక్షమువాని ధైర్య సముద్రమునకు భగవద్భక్తి యను నూట చెలమయొకటి యుండునుగనుక నుస్థిరముగా పట్టినపట్టు నెగ్గించుకోఁగలఁడుగాని, 'అవివేకునకి మూర్ఖత్వము తప్ప పూనికనిచ్చుట కాశయమేముండును? పాపము! వ్యాఘ్రావధానులుగారికి ప్రాణమువిసికి గాఁబోలు నొకనాఁడు కొమారునిపయి నేమో నిష్ఠూర్యములాడి, అతని గదితలుపుమూయుచు,

'ఎన్నాళ్లు నిన్నిక్కడ కట్టిపడవేసినా నీరోగం కుదరలేదు. కానీ వుండు యెన్నాళ్లుంటావో. నాప్రాణంతో నిన్నిక్కడినుండి వదల్తే అప్పుడను.'

'నాబొందెలో ప్రాణమున్నన్నాళ్లు నానిశ్చయముమారదు. నేనిక్కడే ప్రాణములు విడిచేదను'

అసత్పక్షముననున్న మూర్ఖతమొదల బహ్వారంభముగల్గినదైనను, సత్పక్షమున నున్న చిత్తస్థైర్యముతో పోరాటమునకు దిగినప్పుడుమాత్రము లఘుక్రియలో ముగియును. కొమారుని యుత్తరమూయనను నిరుత్తరునిజేసి శూలమువలె నాటుకొని యాయన మూర్ఖతాసురుని బలముడిగించెను. అయిన నారక్కసి మనియాటకు నాలుగుదినములు పట్టెను పేరిచయనులుగారు చేతులు దులుపుకొనుచువచ్చి పన్నినపన్నుగడ లన్నియు క్రియాశూన్యము లయినవనిచెప్పిరి. సామోపాయము లేమైన కార్యకరములగు నేమో! వట్టి యడియాశ! కంఠశోష!

'నాన్నగారూ! నాకిష్టమైన వివాహము మీకెట్లు గిట్టదో, మీరు నన్ను చేసికొమని బలవంతపెట్టుచున్న బాల్యవివాహము నాకిష్టమునకు సరిపడదు. నేతలపెట్టినది మీదృష్టికి దోషదూషితము. మీరు చెప్పినది నాదృష్టికి ఘోరపాతకము. నాపయి ప్రేమకొఱకు నావివాహము మీ రంగీకరించలేరు. మీపయి పితృభక్తికొఱకు మీకోరిక నేచెల్లించలేను. ఇట్టిచో మన యభిప్రాయములపయి నొకరికొకరికి గౌరవముంచుకొని వర్తించుట వివేకము. నన్ను విడిచిపెట్టుఁడు మీకు సంరక్షణలోపము రాదు. సుత ధర్మము మరువను నాకడుపు కట్టిపెట్టుకొని ముందు మీ సంరక్షణముచూచినపిమ్మట ఆత్మ సంరక్షణము చూచుకొందును.'

చంద్రశేఖరునికి బంధవిమోచనమయ్యెను. రామారావువలన మాణిక్యాంబ వృత్తాంతమును, రాజగోపాలము కిరాతసంకల్పమును, మీనాక్షి కృష్ణమూర్తులతలపును, విని, దక్షిణామూర్తికి తన రాకనుగూర్చి తంతివార్తను బంపి రామారావును బ్రయాణము కమ్మనెను

'నీకున్నంత ధైర్యసాహసములు నాకు లేవోయి! నీకెన్నియుపదేశాలైనఁ జేసి

నానుగాని నాకింకను గొన్నిసందేహములు బాధించుచునేయున్నవి.'

'ఏమిటవి?'

'గొప్ప సంస్కర్తలకున్న బుద్ధిపాటవమును, జనవశ్యమునకుఁ గావలసిన వక్తృత్వమును నాకు లేవు'

'ఉన్నశక్తుల నుపయోగించినపిమ్మట, లేనివానిని లెక్కపెట్టుకొనుట వివేకము గాని, లోపము తెంచుకొనుచు కార్యము మానుకొనుట గాదు. మేడకట్టుకొనుటకు ధనములేదని పూరిటిల్లైన కట్టుకొందురుగాని, చెట్టుక్రింద నివసించి ధనముకొఱకు మీఁదులు చూడరుగదా! ఎండవానలును, శీతోష్ణములును మనకు ధనమువచ్చువఱకును ఆగవు. దైవభక్తియున్నవానికిని దేశాభివృద్ధి గోరువానికిని లోకమే తాను, లోకము యొక్క క్షేమమే తనక్షేమము, లోకముయొక్క పీడ లేతనవిగాను తోఁచును దేశారిష్టముల పొడకట్టినప్పు డట్టివాఁ డెప్పుడు దొరికిన సామగ్రితో నప్పుడే పనిచేయును గాని, ఆశక్తిలేదని, ఈశక్తిలేదని ముందు వెనుకలు జూడఁడు మన మొక పల్లెటూరులో నుండఁగా వ్యాధివచ్చినప్పుడు, డాక్టరక్కడలేఁడని యూరుకోక దొరికినదే చాలునని యేదో భిషగ్వేషధారిచేతనైనా చేయిచూపించుకోక మానముగదా. మనము నిజముగా దేశాభివృద్ధియే గోరునట్టయిన మనకున్నశక్తు లుపయోగించియే పని చెయ్యవలెను.'

'మనప్రయత్నములవల్ల రవంతైన ఫలముండవలెనా?'

'తలపెట్టినది మంచిప్రయత్నమయినయెడల, ఫలాఫలముల నిచ్చువాఁడు భగవంతుఁడు గనుక కర్మఫలము బ్రహ్మార్పణముచేసి కార్యమునకు దిగుటయే మనపని. మన పనికి ఫలము కనపడకపోవచ్చును అయినను మనపని వృధపోవదు జీసస్సునకు మొదట పన్నిద్దరు పల్లెవాండ్రుతప్ప శిష్యులే లేకపోయిరి. ఇప్పుడాతని మతవ్యాప్తి చూఁడు. ఇంతయు నాతని యకళంక సచ్చరిత్రమువలననే. అట్లే మనప్రవర్తన యోగ్యముగానుండి మనము పడు కష్టములవల్ల మనకు నిజమయిన కార్యదీక్షయున్నట్టు కనఁబడినయెడల, ఆరంభమున మనకు శత్రులై యెదిరించినవారే పిమ్మట భృత్యులై పొగడుదురు అధమము మనలనుజూచి వారు తమ ప్రవర్తనములైన దిద్దుకొందురు'

'అన్నియుసరేకాని, కూఁతులు పుట్టినయెడల మనతాహతుకుఁ దగ్గ సంబంధములు దొరకవు.'

'బాల్యవివాహములు కూడవనుచు మనము మనపిల్లలు ఋతుమతులు కాకుండ వివాహము చెయ్యలేముగదా. మంచి సుగుణములు నేర్పి చక్కనివిద్య చెప్పించిన యెడల మనకీవిషయమున భయపడవలసినదిలేదని నా యభిప్రాయము.

రామారావును చంద్రశేఖరశాస్త్రియు విజయేశ్వరము వచ్చునప్పటికి, వీరికొఱకు

కనిపెట్టుకొని మీనాక్షీ కృష్ణమూర్తులును దక్షిణామూర్తియు మాణిక్యాంబయు వారినిఁ గలిసికొనిరి. ఒండొరుల కౌఁగిలింతలును, హర్షపులకములును నయినతరువాత, చంద్రశేఖరుఁడు తన పడ్డపాట్లు చెప్పి,

'నాన్నగారెన్ని నిష్ఠురోక్తులాడినను, ఎన్నికుతంత్రములు పన్నినను, ఎన్నితిట్టినను, ఎన్ని కొట్టినను, నాకాయనపయి పితృభక్తి యడిగిపోయి యాగ్రహమేవచ్చినది గాని, అమ్మగారి తరుగని దుఃఖమును జూచినప్పుడు నాకు వచ్చిన విచారమును జయించుటకుమాత్రము నాకొకపట్టునకు తరమైనదిగాదు. నేవచ్చునప్పుడామెకు మనస్సు తృప్తిపఱచి సెలవుపుచ్చుకోవలెననుకొన్నానుగాని బుద్ధచరిత్రమందలి యొక సంగతి జ్ఞాపకమునకువచ్చి యూరకుంటిని. ప్రపంచముమీఁద వైరాగ్యముపుట్టి బుద్ధుఁడు తపస్సునకువెళ్లిపోయిన నాఁడురాత్రి యాతని శయ్యాగృహమున బంగరుతూగుటుయ్యేలలో ముద్దులుమూటకట్టుచు తల్లిపక్కలో నిదురించుచున్న తన కొమారు నొక్కసారి ముద్దుబెట్టుకొని మఱి పోవలెనని వాంఛపుట్టెను. అట్లుచేసిన మొదల బిడ్డకు నిద్రభంగమై యేడ్చుననియు, భార్యకుఁగూడ మెలఁకువ వచ్చుననియు వెఱచి పుత్రవాత్సల్యమును దిగమ్రింగెను. ఇది జ్ఞప్తికిఁదెచ్చుకొని గుండెరాయి చేసికొంటిని, కాని అమ్మగారికి పండ్రెండుకాన్పులకు నేనొక్కనినే పుత్రునిగనుక, పాపమామె నావిచారమువల్ల నిఁక నెన్నాళ్ళో జీవించదని భయమగుచున్నది.'

'నాథా!,' అని యంతవఱకును కన్నీళ్ళోడ్చుచు వినుచున్న మాణిక్యాంబ మనస్సుకరిగి చెప్ప మొదలుపెట్టెను, 'పూజ్యురాలైన అత్తయ్యగారి నింత విచారపెట్టి నేసుఖియింప నిష్టపడను. ఆమెమనస్సు సంతోషపడునట్లుజేసి, నన్ను మీపాదసేవకు రాలైన పరిచారికగా గ్రహించుఁడు.'

'అమ్మాయీ! నీవిట్లు చెప్పఁగూడదు. బావగారీపనికిఁ బూనుకొన్నది నిన్ను సుఖపెట్టవలెననిమాత్రమేకాదు. ఆయన యంతరాత్మకు వ్యతిరేకముగా నడుచుకోలేరు.'

'తల్లిదండ్రులను సంతోషపెట్టుటకు బాల్యవివాహమును జేసికోలేఁడు,' అని రామారావు బదులుచెప్పెను, 'వారిని దుఃఖపెట్టి మీరు సుఖపడఁగోరుట మీకు కూడదని పనియేకాని, దేశక్షేమకరములగు కార్యములను జేయవలసివచ్చినప్పుడు, అట్టివారిని దుఃఖపెట్టుటకుఁగూడ మనము సిద్ధపడవలెను. దురాచారములను సంస్కరించుటకును, మూఢవిశ్వాసములను బోఁగొట్టుటకును, ధర్మతము నడుగఁద్రొక్కుటకును, ప్రపంచ చరిత్రమునం దెందరు తమ ప్రాణములను తృణప్రాయముగా వదలిపెట్టినారుగారు? ఎందఱు దుఃఖించకయు, ఎందఱు కష్టపడకయు, ఎందఱు మరణమునొందకయు, దేశక్షేమాభివృద్ధికరములైన కార్యము లెట్లుసాగును? సంస్కరణమందుఁ బనిబూనుకొన్న

వారి బంధుమిత్రుల దుఃఖమనివార్యము. దానికి సంస్కర్తలు కారణభూతులనికాని, ఉత్తరవాదులనిగాని తలంపఁగూడదు. సంస్కర్తలు తమ విధిని నెఱవేర్తురు, దురాచారములను సంస్కరింపవలసిన యావశ్యము నెఱిఁగికాని, ఎఱుఁగక కాని మన పూర్వు లుపేక్షించి యూరకుండి, ఇట్టి దురాచారములను విశృంఖలముగా పెరుగనిచ్చి రందురు, చంద్రశేఖరశాస్త్రి తల్లిగారివంటివారి దుఃఖమునకుఁగాని మరణమునకుఁగాని మనపూర్వులే యుత్తరవాదులు. ఆపాజిత్యము వారిమెడలనే జుట్టుకొనును.'

ఇఱువదిరెండవ ప్రకరణము.

౧౮౭౨వ సంవత్సరపు మేయి మూఁడవ తేదీని ఇన్నీసుపేటలోని నూలువారి మేడకుఁ జేయఁబడిన నూతనాలంకారకరణము రాజమహేంద్రవర పురవాసులకు విస్మయము పుట్టించెను. వీథి గుమ్మమునకును లోపలి గుమ్మమునకును మామిడాకు తోరణములు గట్టఁబడెను. మేడపయిని. గదిగుమ్మములకుఁ దోరణములు గట్టఁబడలేదు. ద్వారములచుట్టు సీతయాకులు శోభాకరము లగునట్లమర్పఁబడినవి. ఆకులకు గులాబి పుష్పములును గన్నేరుపుష్పములు నొకటివిడిచి యొకటి గుచ్చఁబడెను. గదులమధ్యనున్న చావడిగోడలయందు ఘనపురుషుల పటము లమర్పఁబడియున్నవి. వానిమధ్య వివిధరంగుల కాగితపుటుంగరములతో నల్లఁబడిన గొలుసులు శృంగారముగా నమర్పఁబడి అర్ధచంద్రాకారముగా వ్రేలుచున్నవి. స్తంభములకు పుష్పములు చిత్రింపఁబడియున్న కాగితములంటించఁబడియున్నవి. ఉత్తరపు వసారాయందు కాగితపు బుట్టలు గదలుచున్నవి. చావడిపయిని గట్టఁబడిన తెల్లని ఛాందినీయందు పాదరసపు బుడ్లమర్పఁబడియున్నవి. వాని మధ్యనున్న గోళాకారమైన గాజుకలశము, చుక్కలమధ్యనున్న చందురునిబోలి నేత్రములకు వినోదకరముగ నున్నది.

ఈనూతనాలంకారకరణమునకుఁ గారణమాదినమున జరిగిన యంబా చంద్రశేఖరులయు, మీనాక్షీ కృష్ణమూర్తులయు వివాహార్థమేయని చదువరులకు వేరె చెప్పనక్కరలేదు. వధూవరుల దేహములందు సహజ సోయగమునకు వన్నెవెట్టుచున్న కం[illegible] శృంగారము తక్క తక్కిన కృత్రిమాలంకారములులేవు. పాండువర్ణశోభాయమాన శుభ్రవస్త్రములు తక్క విలువబట్టలు వారు ధరించలేదు.

ఉదయమున శోభాయుతముగ వివాహములుజరిగెను. పిమ్మట పురజనులకు నాహ్వానపత్రిక లంపఁబడెను. పుట్టి బుద్ధియెఱిఁగినవెనుక యోగ్యాయోగ్య విచారమ్ము సలవాటుపడక యథాజాతులుగానున్న పెద్దలకిట్టి నూతనవివాహములు రుచింపవుగ

వట్టి పూజ్యులిండ్లయందు తలలువాచుకొన్నను, సాయంకాలము నాలుగుగంటలకే పెండ్లివాకిలియంతయు యౌవనపురుషపుంగవులతో నిండిపోయెను.

మేడమీఁది దక్షిణకవాటము తెరువఁబడినందున, మలయానిలము మెల్లమెల్లగా చుచు చావడియందుఁ గూరుచున్న విద్యార్థి సంఘమునకు సుఖస్పర్శానందము నిచ్చుచున్నది. అగరువాసనలతోఁ గలిసిన మంచిగందపు సెత్తావులును, కర్పూర పరిమళములతోఁగూడిన పన్నీటి తుషారములును, వారికంఠముల నలంకరించిన పుష్పమాలల సుగంధమునకుఁ దోడ్పడి, ఘ్రాణేంద్రియమును దనిపి సలుపుచున్నవి. శ్రావ్యములైన వీణానాదములును గాయకుల సుస్వరములును కర్ణరసాయనము జేయుచున్నవి. వధూవరుల పరస్పరానుగుణ్యము నేత్రోత్సవకరముగ నున్నది. వారి సుగుణసంపదయు, సమయోచితముగాఁ బాడఁబడిన భగవత్కీర్తనలును సభాస్తారులకు చిత్తౌన్నత్యమును గలుగఁజేసి భగవద్ధ్యానపరాయణులను జేయుచున్నది.

ఇట్టి మహానందతరంగముల నోలలాడియాప్రేక్షకు లెనిమిదిగంటల వఱకును 'ద్దుప్రచ్ఛ, దంపతుల యాయురారోగ్యము లభిలషించి పంచదార పానకమును 'లి తాంబూల స్వీకారము చేసిరి.

సమాప్తము.

గోటేటి - కనకరాజు.

విజ్ఞాపనము. (౬౨౦-పుట శేషము)

లీలాకృత్తశిరస్సరోజనివహ శ్రీకంఠపాదద్వయీ
పూజాస్స్యాత్ప్రతిమానసాహ సగుణో రాగీ రఘూణాంపతిః.

౫౩. యః పుష్పాపచయం కరోతి సతతం కల్పద్రుమాణాం వనే
యచ్చింతామణిదీప్తిరంజితనఖః శక్రస్యసోయం కరః
యద్భృత్యస్యకరస్యబాధకతరః కర్ణస్యజాతస్స్పృహా
మంత్ర్యాది ప్రతిభుక్తసంపమదయో భోగీస దుర్యోధనః.

౫౪. కుసుమే కుసుమోత్పత్తిః । శ్రూయతే నచదృశ్యతే
బాలే? తవ ముఖాంభోజే । దృష్టమిందీవరద్వయమ్.

౫౫. ఆకర్ణ్య వార వనితాపఠితంసమస్యా । సంపూరణం సరసపద్యముదారభావం
యః కాళిదాసమరణం హృదినిశ్చికాయ । భోజస్సఏవ నమహో భువిభావబోద్ధా.

౫౬. జీవగ్రాహంగృహీత్వా ప్రమదస్పపమదాద్దక్షిణాంచాపవిద్యా
స్వాధ్యాయాంతేగురుభ్యః త్రిపురవిజయినం పూజయామాసబాణైః
శక్రాద్యైఃపాల్యమానం వనమకృత బలాదాహుతింఖాండవంయ
శ్చండాగ్నేః పాండుసూనుస్సఖలు హరిసఖస్సంగరేష్వేకయోద్ధా.

౫౭. సత్యంబ్రూయాత్ప్రియంబ్రూయా । న్నబ్రూయాత్సత్యమప్రియం
ప్రియంచనానృతంబ్రూయా । దేషధర్మస్సనాతనః. భారతము.

౫౮. కోభేరస్యమనస్వినః స్వవిషయః కోవావిదేశస్స్మృతః
యందేశం శ్రయతేతమేవ కురుతేబాహుప్రతాపార్జితం
యద్దంష్ట్రానఖలాంగుల ప్రహరణః సింహోవనంగాహతే
తస్మిన్నేవ హతద్విపేంద్ర రుధిరైస్తృష్ణాంఛినత్త్యాత్మనః. పం.

౫౯. ఋణదాతా ధనీవైద్యః । శ్రోత్రియస్సజలానదీ
పంచయత్ర నవిద్యంతే । నతత్ర దివసంవసేత్.

౬౦. అనింద్య మపినిందంతి । స్తువంత్యస్తుత్యమప్యుత
స్వాపతేయకృతేమర్త్యాః । కింకింనామనకుర్వతే.

౬౧. కోతిభారస్సమర్థానాం । కిందూరం వ్యవసాయినామ్
కోవిదేశస్సవిద్యానాం । కః పరః ప్రియవాదినామ్.

౬౨. అర్థార్థీయానికష్టాని । మూఢోయంసహతేజనః
శతాంశేనాపిమోక్షార్థీ । తానిచేన్మోక్షమాప్నుయాత్.

౬౩. కింవాననంతి ఘనవారిరుహావతంసా । హంసావళీవలయినో జలసన్నివేశాః
కించాతకః కలితుమిచ్ఛతి వజ్రపాతాం । పౌరందరీంకలయతే నవవారిధారామ్.

౬౪. సంతోషామృతతృప్తానాం । యత్సుఖం శాంతచేతసామ్
కుతస్తద్ధనలుబ్ధానా । మితశ్చేతశ్చ ధావతామ్. పం.

౬౫. మితామృతానామివసం । తుష్టానాం నిర్వృతిఃపరా
అతుష్టానామనుస్యూతే । ర్దుఃఖమేవ దినేదినే

౬౬. కింకుర్యాదిక స్మైనా । నవసారభసారాయహీనిజమధునే
యస్యాశతపత్రతేన్య । ప్రతిపత్రం మృగ్యాలేభ్రమరైః. భో.

౬౭. కస్యతృషం నాశయసిచ । పిబతిన కస్తవపయః ప్రవిశ్యాంతః
యదిసన్మార్గ? సరోవర? । నక్రో న, క్రోధమధపసతిపరమ్.

౬౮. నిరోధాచ్చేతసోక్షాణి । నిరుద్ధాన్యఖిలాన్యపి
ఆచ్ఛాదితే రవౌమేఘై । రాచ్ఛన్నాహిగభస్తయః. పం.

౬౯. ధర్మార్థం యస్యవిత్తేహా । తస్యాపినసుఖావహా
ప్రక్షాళనాద్ధిపంకస్య । దూరాదస్పర్శనంపరమ్.

౭౦ లుబ్ధోన విసృజత్యర్థం । నరోదారిద్ర్యశంకయా
దాతాపి విసృజత్యర్థం । తయైవననుశంకయా. కు.

౭౧. శరణంకిం ప్రపన్నాని । విషవన్మారయంతివా
నత్యజ్యంతే నభుజ్యంతే । కృపణేనధనానియత్ కు.

౭౨ ఘ్రాణాదపీతాయుణయోప్రజంతి । రాజ్ఞాంశిరః; శోకముఖానిశోకాః
అల్ప్యయసామేవ నివాసభూమే ॥ స్త్యాగాద్విపత్తిక్ష్మహతాంనకాచిత్. చా.

౭౩. పూజాస్థానం గుణాఃసవ; । భవంతు గుణినఃస్త్రియః
శిశవోవా; కిమల్పాంన । నమంతి శశినఃకలామ్.

౭౪. గవాంపశ్చా, ద్విజస్యాంఘ్రి । ర్యోగినాంహ్యా, త్క్రవేర్వచః
పరంశుచితమంవిద్యా । న్ముఖం స్త్రీవహ్నివాజినామ్.

౭౫. చేతోభువశ్చాపలతాప్రసంగే । కాకాకథామానుపలోకభాజాం
యద్బాహుశీలస్య పురాంవిజేతు । స్తథావిధం పౌరుషమర్థమాసీత్. భో.

౭౬. భూమిర్న్మేతిహాసతి క్షితిరుత్తవంతం
దా (జా) రాహసంతి తనయానుపలాలయంతం
అర్థాహసంత్యుచితదాన రమావిహీనం
మృత్యుర్హసేచ్ఛరణరంగ పలాయమానమ్. చా.

౭౭. రోచనం చందనంహేమ । మృదంగం దర్పణంమణిం
గురూనగ్నిం తథాసూర్యం । ప్రాతఃపశ్యే త్సదాబుధః.

రాజమహేంద్రవరములోని శ్రీవివేకవర్ధనీ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు

కందుకూరి- వీరేశలింగముగారిచే రచియింపఁబడినవి.

నాటకములు.	రు-	అ-	పై
౧. అభిజ్ఞానశాకుంతలము. (కాళిదాసునినాటకమునకు తెలుఁగు)	౦	౧౩	౦
౨. రత్నావళి (శ్రీహర్షదేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౯
౩. మాళవికాగ్నిమిత్రము. (కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు)	౦	౬	౬
౪. ప్రబోధచంద్రోదయము. (కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు)	౦	౮	౬
౫. రాగమంజరి. (ఇంగ్లీషు ననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము)	౦	౮	౬
౬. కళ్యాణకల్పవల్లి (96 పుటలుగలమిక్కిలిరమ్యమయిన నాటకము)	౦	౯	౦
౭. ప్రహ్లాదనాటకము. (భక్తిప్రధానమయిన వచనరూపనాటకము)	౦	౪	౬
౮. చమత్కారరత్నావళినాటకము.	౦	౪	౬
౯. బ్రాహ్మవివాహము.	౦	౩	౬
౧౦. వ్యవహారధర్మబోధిని.	౦	౩	౬
౧౧. వేశ్యాప్రియప్రహసనము	౦	౩	౬
౧౨. కౌతుకవర్ధని. (హాస్యప్రధానమయినచిన్న నాటకము) ..	౦	౨	౬
౧౩. హాస్యసంజీవని, మొదటిభాగము	౦	౪	౬
౧౪. హాస్యసంజీవని, రెండవభాగము.	౦	౪	౬
౧౫ తిర్యగ్విద్వన్మహాసభ, మూషకాసురవిజయము. (బొమ్మలతోనున్నది)	౦	౨	౬
౧౬. మహారణ్యపురాధిపత్యము. (బొమ్మలతోనున్నది) ...	౦	౩	౬
౧౭. వెనీసువర్తకచరిత్రము. (వ్యాపక ప్రథమద్వితీయాంకములు) ...	౦	౪	౬
౧౮. కలిపురుషశనైశ్చరవిలాసము	౦	౨	౦
౧౯. వివేకదీపిక. (స్త్రీపునర్వివాహనాటకము మొదటిమూఁడంకములు)	౦	౪	౬
౨౦. సత్యహరిశ్చంద్ర నాటకము	౦	౯	౦

ఇంగ్లీషుననుసరించిన ప్రహసనములు.

౨౧. అపూర్వబ్రహ్మచర్యప్రహసనము	౦	౨	౬
౨౨. విచిత్రవివాహప్రహసనము	౦	౨	౯
౨౩. మహాబధిరప్రహసనము	౦	౨	౬

పద్యకావ్యములు.

స్త్రీలకుపయోగపడు పుస్తకములు.

షేక్స్పియరు నాటక కథలననుసరించి వ్రాయఁబడిన కథలు.